ఘనం... గణతంత్ర దినోత్సవం





స్వాతంత్ర్య సమరయోధుడు స్వర్గీయ రాఘవరాజు రామలింగరాజు తనయుడు రాధాకృష్ణంరాజుకు సన్మానం



సాంస్కృతిక ప్రదర్శనల్లో ప్రథమ బహుమతి దక్కించుకున్న పంగూరు విద్యార్థులు



శకటాల ప్రదర్శనలో మొదటి బహుమతి అందుకుంటున్న విద్యాశాఖ అధికారులు

తిరుపతి(కలెక్టరేట్), జనవరి 26 : వాడవాడలా గణతంత్ర దిన వేడుకలను వేడుకగా నిర్వహించారు. తిరుపతి పోలీసు పెరేడ్ మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఓపెన్ టాప్ జీపులో ఎస్పీ పరమేశ్వరరెడ్డితో కలిసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. వివిధ శాఖలకు సంబంధించిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. గృహనిర్మాణశాఖ ద్వారా జగనన్న ఇళ్ల ప్రదర్శన , వైద్య ఆరోగ్య శాఖ 108, 104 సేవలు, విద్యాశాఖ స్మార్ట్‌క్లాస్ రూమ్స్, పోలీసుశాఖ దిశ, గస్తీ, ఫాల్కన్, మొబైల్ కంట్రోల్ కోస్టు, దేవదాయశాఖ ఆధ్వర్యంలో జ్ఞానప్రసూనాంబ ఆలయ నమూనా శకటం,పౌరసరఫరాల శాఖ ఎండీయూ వాహనాలను ప్రదర్శించాయి.విద్యాశాఖ శకటానికి ప్రథమ స్థానం, గృహనిర్మాణ శాఖ శకటానికి ద్వితీయ స్థానం దక్కింది. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జాతీయ భావన, దేశీయ సంస్కృతి, సంప్రదాయాలు, భిన్నత్వంలో ఏకత్వం,వసుదైక కుటుంబం, దేశభక్తుల త్యాగనిరతి తదితర అంశాలపై చిన్నారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు అలరించాయి.ఏర్పేడు మండలం పంగూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రదర్శించిన వందేమాతరం జయహో నృత్య ప్రదర్శన మొదటి బహుమతిని కైవసం చేసుకుంది. తిరుపతికి చెందిన ఎస్వీడబ్ల్యూ కళాశాల విద్యార్థినుల మూకాభినయం రెండవ బహుమతిని గెలుచుకుంది. బాలభవన్ విద్యార్థులు ప్రదర్శించిన విశాల విశ్వంలో మన భారతదేశం నృత్య ప్రదర్శన అలరించింది. పోలీసు జాగిలాలు సైని, సోని, బిందుల విన్యాసాలు అబ్బురపరిచాయి.330మంది అధికారులకు, సిబ్బందికి కలెక్టర్ వెంకటరమణారెడ్డి ప్రశంసాపత్రాలు అందజేశారు. 6,651 స్వయం సహాయకసంఘాల్లోని 41,776మంది సంఘ సభ్యులకు బ్యాంకు లింకేజీ, శ్రీనిధి, ఉన్నతి పథకాల లబ్ధిదారులకు రూ.342.28కోట్లు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళా సంఘాలకు రూ.2.72కోట్ల రుణాల నమూనా చెక్కులను పంపిణీ చేశారు.జేసీ శుభం బన్సల్, నగరపాలకసంస్థ కమిషనర్ హరిత, ఎస్పీ పరమేశ్వరరెడ్డి, డీఆర్వో పెంచలకిషోర్, ఆర్డీవో నిశాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





జాతీయజెండా రంగు వస్త్రాలతో తిరుమల వెంకన్నను దర్శించుకున్న మహారాష్ట్ర యువతి సమంత





ఉన్నతాధికారుల జెండావందనం



టీటీడీ చైర్మన్, ఈవో, జేఈవో, సీవీఎస్వో పతాక వందనం



టీటీడీ వేడుకల్లో కవాతు

సూళ్లూరుపేటలో గూడూరు ఎమ్మెల్యే మంతనాలు

● అనుచరులతో సుదీర్ఘంగా చర్చించిన వరప్రసాద రావు

తడ, జనవరి 26: గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద రావు సూళ్లూరుపేటలో తన అనుచరులతో సమావేశమయ్యారు.గతంలో తిరుపతి ఎంపీగా పనిచేసిన సమయంలో సూళ్లూరుపేట, తడ ప్రాంతాల్లో తనకంటూ వర్గాన్ని ఆయన ఏర్పాటు చేసుకున్నారు. గూడూరు ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలోనూ వారితో సఖ్యతగా వ్యవహరించేవారు.ఈసారి వైసీపీ అధిష్ఠానం ఆయనకు టిక్కెట్ నిరాకరించడంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిశారన్న వార్తలు గుప్పుమన్నాయి.గూడూరు అసెంబ్లీ, తిరుపతి ఎంపీ సీట్లలో ఏదో ఒక దానిలో ఆయన పోటీలో ఉండే అవకాశముంది. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి ఆయన సూళ్లూరుపేటకు వచ్చి తన అనుచరులతో సమావేశం నిర్వహించారు. వారిని జనసేనలోకి ఆహ్వానిస్తూ చర్చలు జరిగినట్లు తెలుస్తోంది.వైసీపీలో అసమ్మతి నాయకులు ఎమ్మెల్యే సంజీవయ్య అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తూ అధిష్ఠానానికి తలనొప్పిగా మారిన సమయంలో గూడూరు ఎమ్మెల్యే వరప్రసాద్ సైతం ఇలా మంతనాలు చేస్తుండడం వైసీపీ నేతలను ఆందోళనకు గురి చేస్తోంది.

ముగ్గురు మున్సిపల్ కమిషనర్ల బదిలీ

తిరుపతి డిప్యూటీ కమిషనర్‌కు స్థాన చలనం

తిరుపతి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి):గూడూరు, నాయుడుపేట, సూళ్ళూరుపేట మున్సిపల్ కమిషనర్లు బదిలీ అయ్యారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా వున్న పి.చంద్రమౌళీశ్వర రెడ్డి మంగళగిరిలోని మెప్మా ఎండీ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టుకు బదిలీ అయ్యారు. ఆ స్థానంలో అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ ఎన్.అమరయ్య బదిలీపై రానున్నారు. గూడూరు కమిషనర్ ఎం.వెంకటేశ్వర్లు బదిలీపై అనంతపురం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్‌గా వెళ్ళగా ఆయన స్థానంలో గుంటూరు జిల్లా పిడుగురాళ్ళ కమిషనర్ ఎ.వెంకటేశ్వర్లు బదిలీపై రానున్నారు. నాయుడుపేట కమిషనర్ వి.శ్రీనివాసరావు ప్రకాశం జిల్లా గిద్దలూరు కమిషనర్‌గా బదిలీ కాగా ఆయన స్థానంలో రాజంపేట కమిషనర్ ఎం.జనార్ధన రెడ్డి బదిలీపై నియమితులయ్యారు. సూళ్ళూరుపేట కమిషనర్ ఎన్.నాగేంద్ర కుమార్ తన మునుపటి నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో సూపరింటెండెంట్ పోస్టుకు వెళ్ళగా ఆయన స్థానంలో రాయచోటి కమిషనర్ గంగాప్రసాద్ నియమితులయ్యారు.

నేదురుమల్లికి టికెట్ ఇస్తే పనిచేయం!

● విజయసాయిరెడ్డికి తేల్చి చెప్పిన వెంకటగిరి వైసీపీ నేతలు ● కొడుకును వ్యతిరేకిస్తున్న వారికి మాజీ మంత్రి రాజ్యలక్ష్మి బుజ్జగింపులు

తిరుపతి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో టికెట్ ఇస్తే తాము పనిచేసేది లేదని వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ నేతలు ఎంపీ విజయసాయిరెడ్డికి తేల్చి చెప్పేశారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి విజయానికి పనిచేయాల్సిందేనని, లేదంటే క్రమశిక్షణా చర్యలు తప్పవని ఆయన చేసిన హెచ్చరికలను వారు ఏమాత్రం ఖాతరు చేయలేదని సమాచారం.విశ్వసనీయ సమాచారం మేరకు ఈనెల 25న గురువారం వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డి వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన సుమారు 30మంది ముఖ్య నాయకులను తాడేపల్లికి ఆహ్వానించారు.వెంకటగిరి వైసీపీ కన్వీనర్ ఢిల్లీబాబు, ఎంపీపీ తనుజారెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్, జిల్లా గ్రంథాలయ అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ దొంతు శారద, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా వెంకటేశ్వరరావు, బాలాయపల్లి ఎంపీపీ విజయభాస్కర రెడ్డి, వెంకటగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర రావు, రాపూరు ఎంపీపీ ప్రసన్న, జడ్పీ వైస్ చైర్మన్ ప్రసూన, పెంచలకోన మాజీ చైర్మన్ చెన్ను తిరుపాల్‌రెడ్డి, రమణారెడ్డి, కలువాయి జడ్పీటీసీ అనిల్‌రెడ్డి, తదితరులతో పాటు సైదాపురానికి చెందిన నాయకులు విజయసాయిని కలిశారు.సమావేశంలో రాంకుమార్ ముందు మాట్లాడటానికి నాయకులు ఇష్టపడకపోవడంతో ఆయన్ను మరో గదిలోకి పంపి విజయసాయి ఒక్కరే వారితో మాట్లాడారు.వెంకటగిరి వైసీపీ అభ్యర్థిగా రామ్‌కుమార్‌రెడ్డిని అధినేత జగన్ ఖరారు చేశారని, ఆయన గెలుపుకోసం అందరూ కృషి చేయాలని ఆయన వారిని కోరారు.అయితే వారిలో అత్యధికశాతం మంది నాయకులు తామంతా ఆనం వర్గమనే ఉద్దేశంతో రాంకుమార్‌రెడ్డి పక్కన పెట్టేశారని, ఏమాత్రం విలువ ఇవ్వడంలేదని వాపోయారు. ఆయన అభ్యర్థి అయితే తాము ఏమాత్రం సహకరించమని, అభ్యర్థిని మారిస్తేనే పనిచేస్తామని స్పష్టం చేసినట్లు తెలిసింది.రామ్‌కుమార్‌రెడ్డిని జగన్ ఖరారు చేసేశారని, ఆయన అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని విజయసాయి హెచ్చరించారు. అయినా వెంకటగిరి నుంచీ వెళ్ళిన నాయకులెవరూ ఖాతరు చేయలేదు. దీంతో ఖంగుతిన్న విజయసాయి ఓ మెట్టు దిగి వారి ఫిర్యాదులను అధినేత దృష్టికి తీసుకెళతానని హామీ ఇస్తూ ఓ పది రోజుల్లో తానే వెంకటగిరి వచ్చి అందరితో చర్చిస్తానని అనునయించి పంపించారు.దీంతో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అభ్యర్థిత్వం విషయంలో అధిష్ఠానం పునరాలోచనలో పడిందన్న ప్రచారం నియోజకవర్గంలో పెద్దఎత్తున మొదలైంది. కాగా నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తనను వ్యతిరేకిస్తున్న నాయకుల జాబితా అందజేసి వారిని పిలిపించి సర్దుబాటు చేయాల్సిందిగా అభ్యర్థించినందునే విజయసాయిరెడ్డి వెంకటగిరి నియోజకవర్గం నుంచీ జాబితాలోని నాయకులను పిలిపించినట్టు సమాచారం. తాను నేరుగా కలసి అభ్యర్థించకుండా అధిష్ఠానం ద్వారా ఒత్తిడితో తనకు అనుకూలంగా మార్చుకోవాలని రామ్‌కుమార్‌రెడ్డి యత్నించడంతోనే మొత్తం కథంతా అడ్డం తిరిగిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. మరోవైపు ఆయన్ను వ్యతిరేకిస్తున్న నాయకులను బుజ్జగించడానికి ఆయన తల్లి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి రంగంలోకి దిగారు. వెంకటగిరి నియోజకవర్గ ప్రజల్లో ఇప్పటికీ ఆమె పట్ల ఆదరాభిమానాలు, గౌరవం వున్నాయి. దాంతో ఆమె గత మంగళవారం నుంచీ వెంకటగిరిలో మకాం వేసి రామ్‌కుమార్‌ను వ్యతిరేకిస్తున్న వారిని తన నివాసానికి ఆహ్వానించి మాట్లాడుతున్నారు. మరి కొందరి ఇండ్లకు ఆమే వెళుతున్నారు. ఈసారికి ఎన్నికల్లో తన తనయుడికి మద్దతివ్వాలని అభ్యర్థిస్తున్నారు. అయితే ఏకంగా అధినేత దూత అయిన విజయసాయిరెడ్డి ఎదుటే తాము పనిచేసేది లేదని తేల్చి చెప్పేసిన వైసీపీ నాయకులు రాజ్యలక్ష్మి బుజ్జగింపులకు మెత్తబడతారా అన్నది అనుమానంగానే వుంది. మొత్తంమీద వెంకటగిరిలో టికెట్ విషయమై వైసీపీ అధిష్ఠానం పునరాలోచనలో పడిందన్న ప్రచారం మాత్రం నియోజకవర్గంలో జోరుగా సాగుతోంది.



విజయసాయిరెడ్డితో సమావేశమైన వైసీపీ నేతలు

బ్యాంకు సొమ్ముతో రాజకీయ లాభం!



ది స్కూల్ విద్యార్థులకు బహుమతులందజేస్తున్న ఎమ్మెల్యే మధు

శ్రీకాళహస్తి, జనవరి 26 : టౌన్ బ్యాంక్ సొమ్ముతో కొనుగోలు చేసిన బహుమతులను గణతంత్ర దినోత్సవం సాక్షిగా ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడేసిన వైనమిది.శ్రీకాళహస్తి టౌన్ బ్యాంకు పని వేళలను ఇటీవల మార్చారు. రోజూ రాత్రి 8గంటల వరకు, అలాగే ఆదివారం బ్యాంకు పని చేస్తుంది.శుక్రవారం సెలవు రోజుగా ప్రకటించారు.ఈ సందర్భంగా సమావేశం నిర్వహించారు. షేర్ హోల్డర్లకు, ఖాతాదారులకు క్యారియర్ బాక్సులను బ్యాంకు తరపున ప్రోత్సాహక బహుమతుల కింద అందజేశారు.బ్యాంకు సొమ్ముతో కొనుగోలు చేసిన ఆ బహుమతుల్లో 900బాక్సులను తాజాగా రాజకీయ లాభాపేక్షతో పక్కదారి మళ్ళించడమే విమర్శలకు దారితీసింది. శ్రీకాళహస్తి పట్టణంలో శాంతారాం జే పవార్ కుటుంబం రాజకీయంగా బలమైనది. ఆ కుటుంబం నుంచి పురపాలక సంఘం చైర్మన్, ముక్కంటి ఆలయ చైర్మన్‌గా పలు దఫాలు ఎన్నికయ్యారు.వారికి పెద్దఎత్తున వ్యాపార సంస్థలు ఉన్నాయి. గత ఎన్నికల సమయంలో టీడీపీ నుంచి వైసీపీలో చేరాక శాంతారాం కన్నుమూయడంతో ఆ కుటుంబం రాజకీయాలకు దూరంగా ఉంది. ఈ క్రమంలో వైసీపీ ఆ కుటుంబానికి చెందిన ది స్కూల్ వేదికగా ఓటు బ్యాంకు రాజకీయం చేసిందన్న ఆరోపణలు వెల్లువెత్తాయి. ది స్కూల్ పాఠశాలలో శుక్రవారం జరిగిన గణతంత్ర దిన వేడుకలకు ఎమ్మెల్యే మధుసూదన రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బ్యాంకు నగదుతో కొనుగోలు చేసిన 900 క్యారియర్ బాక్సులను ది స్కూలు విద్యార్థులకు అందజేశారు.రాజకీయ కోణం లేకపోతే శ్రీకాళహస్తిలో వందలాది పాఠశాలలుండగా ది స్కూల్‌ను మాత్రమే ఎందుకు ఎన్నుకున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

టీడీపీ నాయకులపై కిడ్నాప్ కేసు

పాకాల, జనవరి 26: ఐదుగురు టీడీపీ నాయకులపై గురువారం రాత్రి కిడ్నాప్ కేసు నమోదు చేసినట్లు పాకాల ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. మొగరాల పంచాయతీ జంగాలపల్లెకు చెందిన హరికృష్ణమనాయుడు తనను తెలుగుదేశం పార్టీలో చేరాలని బెదిరించి కిడ్నాప్ చేశారని ఫిర్యాదు చేశారు. టీడీపీ నాయకులు మాన్యం కిశోర్, డేవిడ్ సురేష్, బొల్లినేని సురేష్, చిన్నరెడ్డప్ప, ఆర్.ఆనందచౌదరిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. జంగాలపల్లెకు చెందిన హరికృష్ణమనాయుడు 22వ తేది టీడీపీ నుంచి వైసీపీలో, 23వ తేది తిరిగి టీడీపీలో చేరారు.నాటకీయ పరిణామాల నడుమ 25వ తేది తిరిగి వైసీపీ కండువా కప్పుకున్నారు. టీడీపీ నాయకులు తనను కిడ్నాప్ చేశారంటూ పాకాల పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తొండవాడలో ఉచిత కంటి వైద్య శిబిరం

చంద్రగిరి, జనవరి 26: చంద్రగిరి మండలం తొండవాడలో ఎన్ఆర్ఐ డాక్టర్ మల్లం మోహన్‌రెడ్డి తన తల్లితండ్రుల జ్ఞాపకార్థం శంకర్ నేత్రాలయ, ఐఐటీ మద్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.డాక్టర్ మల్లం మోహన్‌రెడ్డి, పద్మ దంపతులతో పాటు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, సర్పంచ్ మల్లం దీపికారెడ్డి పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

భాకరాపేట, జనవరి 26:గణతంత్ర దినోత్సవం సందర్భంగా చిన్నగొట్టిగల్లు మండలంలోని పలువురు అధికారులు కలెక్టర్ వెంకటరమణా రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. చిన్నగొట్టిగల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో స్టాఫ్ నర్సుగా పనిచేస్తున్న భారతి, సచివాలయ సర్వేయర్ సాదిక్, ఉత్తమ బీఎల్‌వోలుగా చిన్నగొట్టిగల్లు వీఆర్వో మల్లికార్జున రెడ్డి, భాకరాపేట సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ స్వర్ణలత ప్రశంసాపత్రాలు అందుకున్నారు.

31న ప్రభుత్వాస్పత్రి నూతన భవనం ప్రారంభం

భాకరాపేట, జనవరి 26: చిన్నగొట్టిగల్లులోని సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని ఈనెల 31న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి ప్రారంభించనున్నట్లు మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ ఆసుపత్రిని 30 పడకల సామర్థ్యంతో, మెరుగైన వసతులతో నిర్మించినట్లు ఆయన తెలిపారు. అన్ని రకాల మెడికల్ సర్వీసులు అందుబాటులోకి వస్తాయన్నారు.

వీఆర్వోపై దాడి : ఇద్దరిపై కేసు

చంద్రగిరి, జనవరి 26: చంద్రగిరి మండలం రాయలపురం పంచాయతీ వీఆర్వో హరికృష్ణపై వెంకటంపేటకు చెందిన మాజీ సర్పంచ్ పాలెం మనోహర్, సుబ్రమణ్యంలు దాడి చేశారు. దీంతో వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వీఆర్వో హరికృష్ణ గ్రామ వలంటీర్లతో కలిసి గురువారం రాత్రి 8.30 గంటల సమయంలో వెంకటంపేటలో కుల గణన సర్వే చేస్తుండగా అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పాలెం మనోహర్, సుబ్రమణ్యంలు మద్యంమత్తులో హరికృష్ణను దుర్భాషలాడి, అతనిపై దాడి చేశారు. దీంతో వీఆర్వో హరికృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పాకాల, జనవరి 26 : పాకాల-దామలచెరువు రోడ్డు గుమ్మడివారి ఇండ్లు సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఓ వ్యక్తి చికిత్సపొందుతూ మృతిచెందాడు. ఐరాల సమీపంలోని నగరికి చెందిన రవి (40), రాజా ఇద్దరూ కోళ్లఫారంలో పనిచేస్తున్నారు. శుక్రవారం ఉదయం మోటారు సైకిల్‌లో కోళ్లు తీసుకొని పాకాల వైపు వస్తుండగా ఆర్టీసీ బస్సు గుమ్మడివారి ఇండ్లు వద్ద ఢీకొంది. ఈ ప్రమాదంలో రవి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్సకోసం సీఎంసీకి తీసుకెళ్లారు. మళ్లీ తిరుపతి రుయాసుపత్రికి తీసుకువచ్చారు. చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం మృతిచెందాడు. గాయాలైన రాజా చికిత్స పొందుతున్నాడు. పాకాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కోలాహలంగా పశువుల పండగ


రామిరెడ్డిపల్లెలో జల్లికట్టు

చంద్రగిరి, జనవరి 26: చంద్రగిరి మండలం రామిరెడ్డిపల్లెలో శుక్రవారం పశువుల పండుగ కోలాహలంగా నిర్వహించారు. రామిరెడ్డిపల్లె పరిసర గ్రామాల నుంచి కోడెలను తీసుకొచ్చి కొమ్ములకు రంగుల వేసి ప్రత్యేకంగా అలంకరించి, బహుమతులు కట్టారు. గ్రామ దేవతలకు పూజలు చేసి, పశువులను వదిలారు. యువకులు ఉత్సాహంగా కోడెగిత్తలను నిలువరించి బహుమతులు చేజిక్కించుకున్నారు. పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి బందోబస్తు నిర్వహించారు. జల్లికట్టుకు విచ్చేసిన వారికి రామిరెడ్డిపల్లె సర్పంచ్ కోటాల చంద్రశేఖర్‌రెడ్డి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వృద్ధుడి మృతి


జయరామన్ (ఫైల్‌ఫోటో)

తిరుచానూరు, జనవరి 26: తిరుచానూరు నవజీవన్ ఆస్పత్రి వద్ద రోడ్డు దాటుతున్న ఓ వృద్ధుడిని ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఘటనా స్థలంలోనే మృతిచెందాడు. ఎస్ఐ చిరంజీవి కథనం మేరకు.. తిరుపతి చెన్నాయగుంటకు చెందిన జయరామన్(60) స్థానికంగా అంజనేయస్వామి ఆలయంలో అర్చకులకు కైంకర్యాల్లో సాయం చేస్తూ కాలం వెళ్లదీస్తూ ఉండేవాడు. శుక్రవారం మధ్యాహ్నం నవజీవన్ ఆస్పత్రి వద్ద రోడ్డు దాటుతుండగా తిరుచానూరులోని ఓ చికెన్ దుకాణంలో పనిచేసే ఖాదరవల్లి ద్విచక్ర వాహనంపై వస్తూ ఆయన్ను ఢీకొన్నాడు. ఘటనా స్థలంలోనే జయరామన్ మృతిచెందాడు.నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

బీసీసెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీనివాసయాదవ్


పులివర్తి నాని చేతుల మీదుగా నియామకపత్రం అందుకుంటున్న శ్రీనివాసయాదవ్

తిరుపతి (రవాణా), జనవరి 26: టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మంగళం ప్రాంతానికి చెందిన శ్రీనివాసయాదవ్ అలియాస్ రామ్మూర్తి యాదవ్ నియమితులయ్యారు. చంద్రగిరి పార్టీ ఇన్‌చార్జి పులివర్తి నాని చేతుల మీదుగా రామ్మూర్తియాదవ్ నియామక పత్రం అందుకున్నారు.

రేపు తిరుపతికి షర్మిల రాక

తిరుపతి(తిలక్‌రోడ్), జనవరి 26: పీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఆదివారం తిరుపతికి రానున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు తెలిపారు. రామతులసి కల్యాణ మండపంలో ఉదయం 9.30 గంటలకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతారని పేర్కొన్నారు. రాష్ట్ర నాయకులు హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఉద్యోగులకు కొత్త బట్టల పంపిణీ


బట్టలు పంపిణీ చేస్తోన్న మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్, జనవరి 26: చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రభుత్వ ఉద్యోగులకు, కార్మికులకు తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కొత్త బట్టలు పంపిణీ చేశారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆయన నియోజకవర్గవ్యాప్తంగా బట్టలను అందజేశారు.నియోజకవర్గ అభివృద్ధికి అధికారుల, ఉద్యోగుల సహకారాన్ని కోరుతున్నట్టు ఈ సందర్భంగా మోహిత్‌రెడ్డి తెలిపారు.

హోటల్, రెస్టారెంట్ సేవలు మరింత సులభతరం

తిరుపతి(కొర్లగుంట), జనవరి 26: హోటల్, రెస్టారెంట్ సేవలను మరింత సులభతరం చేయడానికి తయారుచేసిన మూడు యాప్‌లను ఇట్‌ప్రోఫౌండ్ శుక్రవారం ఆవిష్కరించింది.సంస్థ వ్యవస్థాపకుడు జి.మోహనకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ-హోటల్, ఈజీపీఎంఎస్, డైనీజీ యాప్‌లతో వినియోగదారులకు మరింత త్వరగా, పారదర్శకంగా సేవలందుతాయన్నారు. అలాగే ఫిర్యాదులు, సూచనలు చేసిన వెంటనే హోటల్ యజమానులకు చేరుతుందన్నారు. ధరలు, టిప్స్, రాయితీలు సులభంగా తెలుసుకోవచ్చన్నారు.ఈ యాప్‌లను తిరుపతిలో ఉచితంగా అందుబాటులోకి తెస్తున్నామని స్పష్టం చేశారు. తిరుపతి వచ్చే యాత్రికుల సౌకర్యార్థం మార్చి 15న ట్రిప్‌టూ తిరుపతిడాట్‌కామ్ ప్రత్యేక యాప్‌ను కూడా అందుబాటులోకి తేనున్నట్లు ప్రకటించారు. ఇట్‌ప్రోఫౌండ్ ప్రెసిడెంట్ దీపిక, ధరణికృష్ణ, శ్రీకాంత్, మాజీ ఎమ్మెల్యేలు సుగుణమ్మ, మోహన్, బీజేపీ నేత భానుప్రకాష్‌రెడ్డి, మహిళా విశ్వవిద్యాలయం వీసీ భారతి, తిరుపతి హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంజి తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి

వాడవాడలా గణతంత్ర దినోత్సవం


జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి

రామచంద్రాపురం, జనవరి 26: మండలంలో గణతంత్ర దిన వేడుకలు శుక్రవారం వాడవాడలా ఘనంగా జరిగాయి. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ డిల్లీబాబు భానుకుమార్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, ఈవోపీఆర్డీ దేవిక జాతీయ జెండా ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు చిన్న వెంకటేశ్వర్లు, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ గిరిబాబు, సింగిల్ విండో కార్యాలయం వద్ద చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, కార్యదర్శి కన్నయ్య, కమ్మకండ్రిగ ఉన్నత పాఠశాల వద్ద పాఠశాల కమిటీ చైర్మన్ బాలయ్య, హెచ్‌ఎం వాగ్దేవి, కుప్పంబాదూరు ఉన్నత పాఠశాల వద్ద చైర్మన్ సురేష్‌రెడ్డి, హెచ్‌ఎం సుజనకుమారి జెండా ఎగురవేశారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధుల వేషధారణతో ఆకట్టుకున్నారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

తిరుచానూరులో.....

తిరుపతి(కలెక్టరేట్): తిరుపతి రూరల్ మండలం ఓటేరు గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ, ఉప సర్పంచ్ మౌళి రాజా, అంబేడ్కర్ సంక్షేమ సంఘం నాయకుల సూర్యకిరణ్, ఇస్మాయిల్, సుబ్రహ్మణ్యం, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. ● తిరుచానూరులోని నవజీవన్ అంధుల పాఠశాల ప్రాంగణంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌ఆచారి, కస్తూరిబా ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ పీవీసీ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో..

తిరుపతి (కల్చరల్): తిరుపతికి చెందిన రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు గుండాల గోపీనాథ్‌రెడ్డి జెండా ఎగురవేసి, వందనం చేశారు. అన్నదానం చేశారు. దొడ్డారెడ్డి శంకర్ రెడ్డి, విక్రమ్ స్వామి, టి.సుబ్రమణ్యం రెడ్డి, కృష్ణ, రహీమ్, చెంగల్ రాయలు, వాసు, చంద్రబాబు, కామేశ్వర బాబు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రీడా పోటీలు

తిరుపతి సిటీ, జనవరి 26 : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎస్వీ వైద్య కళాశాల క్రీడా మైదానంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండు రోజులుగా జరుగుతున్న క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. క్రికెట్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో రుయా, ప్రభుత్వ ప్రసూతి, ఎస్వీ వైద్య కళాశాలకు చెందిన పలువురు సెక్యూరిటీ, వైద్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్రశేఖర్‌రెడ్డి, రాధాకృష్ణ బహుమతులు ప్రదానం చేశారు. కార్మికుల్లో మానసికోల్లాసాన్ని నింపేందుకు ఈ క్రీడా పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి మహేంద్ర, సెక్యూరిటీ మేనేజరు శంకర్, నేతలు కిషోర్, మునివేలు తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో..



తిరుపతి (కల్చరల్), జనవరి 26: అన్నమయ్య సర్కిల్ తుడ కాంప్లెక్స్‌లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ప్రముఖ విమర్శకులు, రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర రెడ్డి జెండా ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో కంటే ప్రజాస్వామ్య విలువల కోసం త్యాగాలు చేయాల్సి ఉందన్నారు. విశిష్ట అతిథిగా తిరుపతి థెరిస్సా జి.సుజాత, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు మోహన్ రాజు, కార్యదర్శి కె.వాసుదేవన్, కోశాధికారి ఎస్.అయ్యప్ప, ఉపాధ్యక్షులు మల్లిచెట్టి రవి, తిరుపతి జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు సాకం నాగరాజ పాల్గొన్నారు.




ఎంబీయూలో జెండా ఎగురవేస్తున్న వీసీ నాగరాజ్‌రామ్‌రావు - చంద్రగిరి తహసీల్దార్ కార్యాలయం వద్ద... - చిన్నగొట్టిగల్లు ఎంపీడీవో కార్యాలయంలో

ఘనంగా గణతంత్ర దిన వేడుకలు

చంద్రగిరి, జనవరి 26 : చంద్రగిరి మండలంలో 75వ గణతంత్ర దిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శిరీష, సబ్‌రిజిస్ట్రార్ హబీబ్, సీఐ రాజశేఖర్, ఎంపీపీ హేమేంద్రకుమార్ రెడ్డి, సర్పంచ్ రూపారామ్మూర్తి, పంచాయతీ ఈవో మహేశ్వరయ్య తమ కార్యాలయాల వద్ద జాతీయ జెండాలు ఎగురవేశారు. ఎంపీడీవో బాలాజీనాయక్, ఈవోఆర్డీ శశిరేఖ, ఏవో రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు తొండవాడలోని మదర్సాలో హీరా గ్రూప్స్ ప్రెసిడెంట్ నౌహీరాషేక్, వైస్‌ప్రెసిడెంట్ ఇస్మాయిల్ షేక్ ఆధ్వర్యంలో జ్ఞాన్స్ విద్యాసంస్థలో మేనేజర్ మొగల్ అబ్దుల్ అజీజ్, ప్రిన్సిపాల్ షేక్ ముబారక్ జాన్ పతాకావిష్కరణ చేశారు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయం, విద్యానికేతన్ స్కూల్లో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.

భాకరాపేట : చిన్నగొట్టిగల్లు మండలంలో తహసీల్దారు లోకేశ్వరి, ఎంపీడీవో దేవేంద్రబాబు, సీఐ సురేంద్రనాథరెడ్డి, ఫారెస్టు రేంజర్ దత్తాత్రేయ, మెడికల్ ఆఫీసర్ శ్రీధర్ రెడ్డి, హెచ్‌ఎంలు శివకుమార్, మృదులాదేవి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వనాథ నాయక్ తమ కార్యాలయాల వద్ద, 'రాస్' వృద్ధాశ్రమంలో సూపరింటెండెంట్ లక్ష్మీపతి నాయుడు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

ఎర్రావారిపాలెం : ఎస్ఐ ఈశ్వరయ్య, ఎంపీడీఓ అమర్నాథ్, ఏవో ఖాదర్‌బాషా, ఎంఈఓలు సుబ్రమణ్యం, సతీశ్ కుమార్ తమ కార్యాలయాల్లో, మోడల్ స్కూల్‌లో శ్రీదేవి, కేజీబీవీ పాఠశాల్లో పరిమళ జెండా వందనం చేశారు.




దేశ నాయకుల వేషధారణల్లో శ్రీచైతన్య చిన్నారులు, పక్కనే ఏజీఎం సురేష్, జయప్రకాశ్ తదితరులు - జాతీయజెండాకు వందనం చేస్తున్న రిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ప్రకాశ్‌రెడ్డి, అధ్యాపకులు - విశ్వం స్కూల్‌లో మాట్లాడుతున్న డాక్టర్ విశ్వనాథరెడ్డి, దేశ నాయకుల వేషధారణల్లో చిన్నారులు

విద్యాలయాల్లో..

తిరుపతి(విద్య) జనవరి 26: తిరుపతిలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లో 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మువ్వన్నెల త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించి, స్వాతంత్రోద్యమంలో దేశ నాయకుల పోరాట పటిమను వివరించారు.

శ్రీచైతన్య స్కూల్‌లో: జీఎస్‌మాడవీధిలోని శ్రీచైతన్యస్కూల్‌లో ప్రిన్సిపాల్ జయప్రకాశ్‌తో ఏజీఎం జి.సురేష్ కలసి జాతీయ జెండాను ఎగురవేసి వందనం సమర్పించారు.పలువురు చిన్నారులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. డీన్ సురేష్, వైస్ ప్రిన్సిపాల్ కిశోర్‌బాబు, సీఅండ్‌ఎం ఇన్‌చార్జి నరేంద్ర బాబు, టీచర్లు పాల్గొన్నారు.

రిమ్స్ కాలేజీలో: బైరాగిపట్టెడలోని కొండారెడ్డి రాయలసీమ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్‌మెంట్ సైన్సెస్(రిమ్స్) కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.ప్రకాశ్‌రెడ్డి జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. చైర్మన్ వై.కొండారెడ్డి, డైరెక్టర్లు వై.ఆనందరెడ్డి, వై.విజయ్‌రెడ్డి, హెచ్‌వోడీలు పి.నిరంజన్‌రెడ్డి, పి.మధుర, అధ్యాపకులు పాల్గొన్నారు.

పట్నూలువీధి స్కూల్‌లో: పట్నూలువీధిలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం భీమినేని మునికృష్ణనాయుడు త్రివర్ణ పతాకానికి వందనం సమర్పించారు. ఆటల పోటీలలో ప్రతిభచాటిన వారికి కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ సువర్ణకృష్ణతో కలసి బహుమతులు అందించారు. కెనరా బ్యాంక్ చీఫ్ మేనేజర్ రాజేష్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

వేదవర్సిటీలో: టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ఎస్వీ వేదవర్సిటీలో వీసీ ప్రొఫెసర్ రాణీసదాశివమూర్తి జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. ఎన్‌ఎస్‌యూ సాహిత్యవిభాగ ప్రొఫెసర్ చక్రవర్తి రంగనాథన్, డాక్టర్ జీవీ షడంగి, గోళి సుబ్రహ్మణ్యశర్మ పాల్గొన్నారు.

విశ్వం స్కూల్‌లో: వరదరాజనగర్, జీవకోనలోని విశ్వం స్కూల్స్‌లో చైర్మన్ డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి జాతీయజెండాను ఎగురవేసి వందనం సమర్పించారు. చిన్నారుల దేశనాయకుల వేషధారణలు ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ ఎన్.విశ్వతులసి, అకడమిక్ డైరెక్టర్ ఎన్.విశ్వచందన్‌రెడ్డి, విశ్వశ్రీ, టీచర్లు పాల్గొన్నారు.

సుధహాలో: ఆర్‌సీ రోడ్డులోని సుధహా లిటిల్ సిటిజన్స్ హైస్కూల్‌లో డైరెక్టర్ జోగిరెడ్డి రాజేంద్రప్రసాద్ రెడ్డి జాతీయజెండాకు వందనం సమర్పించారు. జాతీయ నాయకుల వేషధారణలు అలరించాయి. టీచర్లు పాల్గొన్నారు.

వ్యవసాయ కాలేజీలో: ఎస్వీ వ్యవసాయ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి జాతీయజెండా ఎగురవేసి వందనం సమర్పించారు. విద్యార్థి వ్యవహారాల అధికారి డాక్టర్ గురివిరెడ్డి, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ కార్తీక్‌రెడ్డి,అధ్యాపకులు,విద్యార్థులుపాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూలో: జాతీయ సంస్కృత వర్సిటీలో వీసీ ప్రొఫెసర్ జీఎస్‌ఆర్ కృష్ణమూర్తి జాతీయజెండా ఎగురవేసి వందనం సమర్పించారు. అకడమిక్ డీన్ ప్రొఫెసర్ టీవీ రాఘవాచార్యులు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఆర్‌జే రమాశ్రీ, ఫిజికల్ డైరెక్టర్ సేతురామ్ పాల్గొన్నారు.

నగరంలో గణతంత్ర వేడుకలు



జెండా ఆవిష్కరిస్తున్న మేయర్, కమిషనర్ - జెండా ఆవిష్కరిస్తున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి, వీసీ హరికృష్ణ

తిరుపతి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తిరుపతి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు జరిగాయి. మేయరు శిరీష, కమిషనర్ హరిత జెండా ఎగురవేశారు. డిప్యూటీ మేయరు ముద్ర నారాయణ, డీసీ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, కార్పొరేటర్ అంజనేయులు, ఎంఈలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, డీఈ విజయకుమార్ రెడ్డి, ఎంహెచ్‌వో డాక్టర్ యువఅన్వేష్ రెడ్డి, ఆర్వోలు సేతుమాధవ్, కెఎల్ వర్మ, మేనేజర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు. తుడా కార్యాలయ ఆవరణలో చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, వీసీ హరికృష్ణ జెండా ఆవిష్కరించారు. కార్యదర్శి వెంకటనారాయణ, ఎస్ఈ వరదారెడ్డి, ఈఈ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆస్పత్రుల్లో..

తిరుపతి సిటీ: నగరంలోని ఆస్పత్రుల్లో, వైద్య కళాశాలల్లో, కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. రుయాస్పత్రిలో సూపరింటెండెంట్ రవిప్రభు, హెచ్‌డీఎస్ సభ్యులు బండ్ల చంద్రశేఖర్ రాయల్ సంయుక్తంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. స్విమ్స్‌లో డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, గౌరవ వందనం చేశారు. ఎస్వీ వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్, ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రిలో సూపరింటెండెంట్ పార్థసారథిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డీఎంహెచ్‌వో శ్రీహరి, ఈఎస్ఐ ఆస్పత్రిలో సూపరింటెండెంట్ శ్రీధర్‌బాబు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.


మువ్వన్నెల జెండా ఎగురవేసిన ముస్లింలు

మాతుజే సలాం...అంటూ ముస్లింల జెండా ఆవిష్కరణ

స్థానిక మంచాలవీధిలోని ముస్లింలు చిన్నారులతో కలసి జెండా ఎగురవేసి 'మాతుజే సలాం..భారత్ మాతాకే జై' అంటూ నినదించారు. ఎందరో త్యాగధనుల పుణ్య ఫలితంగా సిద్ధించిన స్వాతంత్ర దినోత్సవాన్ని తాము ఏటా ఎంతో గర్వంగా జరుపుకుంటామని ముస్లిం యువ నాయకుడు సులేమాన్ చెప్పారు.

● టీడీపీ కార్యాలయాల్లో...

తెలుగుదేశం పార్టీ పార్లమెంటు కార్యాలయం, మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నివాసం వద్ద నరసింహ యాదవ్, సుగుణమ్మ జెండా ఆవిష్కరించారు. టీడీపీ నేతలు ఆర్సీ మునికృష్ణ, దంపూరి భాస్కర్, శ్రీధర్ వర్మ, చినబాబు, కృష్ణయాదవ్, ఊట్ల సురేంద్ర నాయుడు, కొట్టే హేమంత్ రాయల్, విశ్వనాథం, కేవీ రమణ, ప్రకాష్, గంగులయ్య, భీమాస్ బాలాజి, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.


తిరుపతి పార్లమెంటు కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న నరసింహ యాదవ్, సుగుణమ్మ తదితరులు




కలెక్టర్‌నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న ఆర్ఐ శివకుమార్ - సీఐ శివప్రసాద్‌రెడ్డి - టీటీడీ ఈవో నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న అమ్మవారి ఆలయ పడికావలి ఇన్‌స్పెక్టర్ అశోక్

తిరుపతికి ద్వాదశ జ్యోతిర్లింగ సైకిల్ యాత్ర

తిరుపతి (కల్చరల్), జనవరి 26: ముగ్గురు యువకులు చేపట్టిన ద్వాదశ జ్యోతిర్లింగ సైకిల్ యాత్ర శుక్రవారం తిరుపతి జిల్లా గాజులమండ్యంకు చేరుకుంది. తిరుపతికి చెందిన రామకృష్ణ, అతని మిత్రులు సూర్యాభాయ్ (శ్రీశైలం), రామేశ్వర్ (నంద్యాల జిల్లా, ఓంకారం)లు ఈ నెల 15వ తేదీన రామేశ్వరంలో ద్వాదశ జ్యోతిర్లింగ సైకిల్ యాత్రకు శ్రీకారం చుట్టారు. 700 కిలోమీటర్లు ప్రయాణించి శుక్రవారం తిరుపతికి చేరుకున్నారు. ధర్మోరక్షతి రక్షితః అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి సైకిల్ యాత్ర చేపట్టినట్లు మిత్రబృందం తెలిపింది.



రిపబ్లిక్ దినోత్సవం రోజు సైకిల్ యాత్ర

తిరుపతి (కల్చరల్), జనవరి 26: తిరుపతికి చెందిన లక్ష్మీప్రసన్నకుమార్ (23) గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం వినూత్న కార్యక్రమం చేపట్టారు. ఉదయం 5 గంటల నుంచి 11.30 గంటల మధ్య 100 కిలోమీటర్ల దూరం సైకిల్‌పై ప్రయాణించారు. తిరుపతి పద్మావతి నగర్‌లో బయలుదేరి కొత్తపేట చేరుకుని, తిరుగు మార్గంలో ఆటోనగర్, అలిపిరి, పద్మావతి నగర్ చేరుకున్నారు. గణతంత్ర దినం ప్రాధాన్యతను యువతకు గుర్తు చేయడానికి ఇలా సైకిల్ యాత్ర ఎంచుకున్నట్లు ప్రసన్నకుమార్ తెలిపారు.

రాజ్యాంగ పరిరక్షణకు మరో స్వాతంత్ర్య పోరాటం అవసరం : అంజిరెడ్డి


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆచార్య అంజిరెడ్డి

తిరుపతి రూరల్, జనవరి 26: ప్రభుత్వ వ్యవస్థలు, రాజ్యాంగ విలువలను ధ్వంసం చేస్తున్న కేంద్రంలోని బీజేపీ పాలనలో రాజ్యాంగ రక్షణకు మరో స్వాతంత్ర్య పోరాటం చేయవలసిన అవసరం ఉందని ఆచార్య అంజిరెడ్డి పేర్కొన్నారు. అభ్యుదయ వేదిక ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇందుకోసం లౌకిక, ప్రజాస్వామిక, వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు ఏకం కావాలని కోరారు. బీజేపీ పాలనలో పౌర హక్కులకు భంగం ఏర్పడుతోందన్నారు. మత రాజ్యాంగం అమలవుతున్న అన్ని దేశాల్లో నిత్యం అలజడి, ఆందోళన ఉందన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు హరినాథరెడ్డి మాట్లాడుతూ బీజేపీ కనుసన్నల్లోనే రాజ్యాంగ వ్యవస్థలు పనిచేస్తున్నాయే తప్ప, స్వతంత్రంగా పని చేయడం లేదని అన్నారు. మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే మనువాద సిద్ధాంతాన్ని అమలు చేసే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ వేదిక అధ్యక్షులు కడియాల వెంకటరమణ, కార్యదర్శి ప్రసాద్, ఉపాధ్యక్షులు రేణుక, సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి, నగర కార్యదర్శి విశ్వనాథ్, తదితరులు పాల్గొన్నారు.

పద్మశ్రీ ఆనందాచారి మూలాలు చిత్తూరు జిల్లావే



తిరుపతి (కల్చరల్), జనవరి 26 :తిరుపతిలోని టీటీడీకి చెందిన శ్రీవేంకటేశ్వర శిల్పకళాశాల పూర్వ విద్యార్థి ఆనందాచారి వేలుకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడంపై కళాశాల ప్రిన్సిపాల్ కూసం వెంకటరెడ్డి హర్షం ప్రకటించారు.ఆనందాచారికి పద్మశ్రీ రావడం శిల్పకళాశాలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. 2022 సెప్టెంబరులో నాలుగురోజులు తిరుపతిలో నిర్వహించిన సదస్సులో కూడా ఆనందాచారి వేలు పాల్గొన్నారని, తన అనుభవాలను కళాశాల విద్యార్థులతో పంచుకున్నారని గుర్తు చేసుకున్నారు.చిత్తూరు జిల్లా వెన్నంపల్లిలో 1952లో జన్మించిన ఆనందాచారి 1980లో దేవదాయ శాఖలో సహాయ స్థపతిగా చేరి అన్నవరం, శ్రీశైలం, కాణిపాకం, శ్రీకాళహస్తి ఆలయాల్లో విధులు నిర్వహించారు. 2010లో పదవీ విరమణ చేసిన తరువాత ప్రస్తుతం శ్రీశైల దేవస్థానం స్థపతిగా ఉన్నారు. తెలంగాణలోని యాదాద్రి ఆలయం పునర్నిర్మాణంలో ప్రధాన స్థపతిగా సేవలందించారు. ఈయన ప్రతిభను గుర్తించిన పొట్టిశ్రీరాములు విశ్వవిద్యాలయం 2017లో ఆలయ శిల్పకళా విభాగంలో ప్రతిభాపురస్కారంతో గౌరవించింది.

రామానుజ అయ్యంగార్ మార్గం ప్రారంభం



తిరుపతి, జనవరి 16 (ఆంధ్రజ్యోతి) : భవానీనగర్‌లోని టీటీడీ పరిపాలన భవనం పక్కన విస్తరించిన రోడ్డుకు కందాడై రామానుజ మార్గంగా నామకరణం చేసి శుక్రవారం ప్రారంభించారు. 35వ డివిజన్ టీడీపీ కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ ప్రాతినిథ్యం వహిస్తున్న ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణ అవసరమని, తనను గెలిపిస్తే రోడ్డును అభివృద్ధి చేస్తామని కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ క్రమంలో కమిషనర్ హరిత చొరవతో దాదాపు రూ.5కోట్లతో కార్పొరేషన్ రోడ్డు విస్తరణ పనులను పూర్తిచేసింది. టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్ అభినయరెడ్డి, కమిషనర్ హరిత పాల్గొని రోడ్డును ప్రారంభించారు. వెంకటేశ్వరస్వామికి సేవలందించిన కందాడై రామానుజ అయ్యంగార్ పేరు పెట్టడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దూది కుమారి, శేఖర్ రెడ్డి, నారాయణ, తాళ్లూరి రత్నకుమారి, మునిరామి రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు వెంకటరెడ్డి, ఎస్ఈ మోహన్, ఎంఈలు వెంకటరామి రెడ్డి, చంద్రశేఖర్, డీఈ విజయకుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలను కాంక్రీట్ జంగిల్‌గా మార్చేస్తున్నారు

తిరుపతి (రవాణా), జనవరి 26: ఔటర్ రింగు రోడ్డు, కాటేజీ నిర్మాణాల పేరుతో మహావృక్షాలను, పురాతన కట్టడాలను తొలగించి టీటీడీ అధికారులు తిరుమలను కాంక్రీట్ జంగిల్‌గా మారుస్తున్నారని రాయలసీమ పోరాట సమితి కన్వీనర్ నవీన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. తిరుమలలో శారదాపీఠం భవన నిర్మాణాన్ని టీటీడీ నిబంధనలకు విరుద్ధంగా చేపడుతుండడం బాధాకరమని పేర్కొన్నారు. దీనిపై హైకోర్టు ఆదేశాలతో అడ్వకేట్ కమిషన్ ఏర్పాటు చేయడం శుభపరిణామమని తెలిపారు. తిరుమలలో ఎన్ని మఠాలు ఉన్నాయి..వాటికి టీటీడీ కేటాయించిన స్థలం ఎంత, టీటీడీ నిబంధనలు పాటించి భక్తులకు సౌకర్యాలు కల్పిస్తున్నారా అనే విషయాలు పరిశీలించాల్సిన విజిలెన్స్, రెవెన్యూ, టీటీడీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ఇలాంటి అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపించారు.

జ్ఞానవాపి మసీదు కింద ఆలయ శాసనాలు

ఏఎస్ఐ సర్వేను స్వాగతించిన హెచ్‌యూఎస్

తిరుపతి(విద్య) జనవరి 26: వారణాసిలోని జ్ఞానవాపిలో గతంలో ఉన్న హిందూ ఆలయాన్ని కూల్చి ఆ శిథిలాలపై మసీదును నిర్మించారని భారత పురావస్తు విభాగం(ఏఎస్ఐ)సర్వే నివేదించిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని హిందూ ఉపాధ్యాయ సమితి జాతీయ అధ్యక్షుడు మహేష్ డేగల పేర్కొన్నారు. మసీదు పరిసరాలను, గోడలను శాస్త్రీయ విజ్ఞానంతో పరిశోధించి హిందూ ఆలయాన్ని ధ్వంసం చేసి మసీదును నిర్మించినట్లు శాసనాల సాక్షాధారాలతో విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఔరంగజేబు మత దురహంకారంతో విశ్వనాథుని మందిరాన్ని ధ్వంసం చేశారని, ఈ విషయాలు వెలుగులోకి రానీయకుండా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వర్షిప్ ఆఫ్ రిలీజియస్ ప్లేస్‌యాక్ట్‌ని తీసుకురావడం బాధాకరమని వాపోయారు. సత్వరమే జ్ఞానవాపి మసీదుని హిందూ దేవాలయానికి అప్పగించాలని ఒక ప్రకటనలో కోరారు.

క్రీడల ద్వారా ఏకాగ్రత


స్పోర్ట్స్ మీట్‌ని ప్రారంభిస్తున్న మేయర్ డాక్టర్ శిరీష

తిరుపతి(విద్య) జనవరి 26: క్రీడల ద్వారా శారీరక, మానసిక వికాసంతో పాటు ఏకాగ్రత పెంపొందుతుందని మేయర్ డాక్టర్ శిరీష పేర్కొన్నారు. న్యూబాలాజీ కాలనీలోని భాష్యం స్కూల్‌లో శుక్రవారం నిర్వహించిన ఇంటర్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌ని రుయా డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారావు, ఆక్షార్య చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ మధుసూదనరావులతో ఆమె కలసి ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థి దశనుంచి చదువుతో సమానంగా క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడాస్ఫూర్తితో వ్యవహరించాలని సూచించారు. కాగా ప్రతిభచాటిన విద్యార్థులకు జోనల్ ఇన్‌చార్జి లక్ష్మణ్ చేతుల మీదుగా బహుమతులను అందించారు. ప్రిన్సిపాల్స్ బాలాజి, శ్రీనివాసరావు, ఆంజనేయులు, నేతాజి, లిటిల్‌చాంప్స్ హెచ్‌ఎం, టీచర్లు పాల్గొన్నారు.

తరిగొండ వెంగమాంబకు నేడు స్వరాంజలి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జనవరి 26 : మాతృశ్రీ తరిగొండ వెంగమాంబకి శనివారం భక్తి సాహిత్య స్వరాంజలి కార్యక్రమం నిర్వహించనున్నారు. శ్రీసిటీ - శ్రీవాణి సాహిత్య, ఆధ్మాతిక వేదిక - తెలుగు విభాగం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాయి. మధ్యాహ్నం 2 గంటలకు పద్మావతి వర్సిటీ సెమినార్ హాల్లో దీన్ని నిర్వహిస్తారు. ఇందులో పద్మావతి వర్సిటీ వీసీ భారతి, టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకరరెడ్డి, ద్రవిడ వర్సిటీ వీసీ మధుజ్యోతి పాల్గొంటారు. ఉపన్యాసకులుగా పి.కుసుమకుమారి, భూమన్, సాయికృష్ణ యాచేంద్ర, గంధం బసవశంకరరావు హాజరవుతారు.

రాజ్యాంగంతోనే విలువల పరిరక్షణ


సభలో మాట్లాడుతున్న డీజీపీ సునీల్ కుమార్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జనవరి 26: రాజ్యాంగంతోనే విలువల పరిరక్షణ సాధ్యమవుతుందని ఏపీ ఫైర్ - డిజాస్టర్ డీజీపీ పీవీ సునీల్ కుమార్ పేర్కొన్నారు. అంబేడ్కర్ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ఎస్వీయూ సెనేట్ హాల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంబేడ్కర్ ప్రపంచంలోనే గొప్ప వ్యక్తి అని, సమాజంలో సమానత్వాన్ని తీసుకురావడానికి జీవితాంతం కృషి చేశారని తెలిపారు. ఫలితంగా ప్రపంచంలోనే గొప్పదైన రాజ్యాంగాన్ని రూపొందించి దేశానికి అందించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయడం మంచి పరిణామమని అన్నారు. సంస్కృత యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ జీఎస్‌ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ కుల, మత, ప్రాంతానికి అంబేడ్కర్‌ను పరిమితం చేయలేమన్నారు. సంస్కృత యూనివర్సిటీలో అంబేడ్కర్ స్టడీ సెంటర్ ఏర్పాటు చేసి ఆయన రచనలను, ఆలోచనలను విద్యార్థులకు అందిస్తామన్నారు. పద్మావతి యూనివర్సిటీ వీసీ భారతి మాట్లాడుతూ మహిళల ఉన్నతి కోసం అంబేడ్కర్ ఎంతో కృషి చేశారని అన్నారు. తుడా కార్యదర్శి వెంకటనారాయణ మాట్లాడుతూ ఓటు హక్కు ద్వారా నచ్చిన వ్యక్తిని ఎన్నుకునే స్వేచ్ఛను కల్పించిన ఘనత అంబేడ్కర్‌కు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేడ్కర్ స్టడీ సెంటర్ కన్వీనర్ డాక్టర్ బి.మురళీకృష్ణ, ప్రొఫెసర్లు మురళీధర్, మమత, నాయకులు చిరంజీవి, క్రాంతి, హరి, శివ తదితరులు పాల్గొన్నారు.

వైద్యాధికారులకు ఉత్తమ అవార్డులు


అవార్డును అందుకుంటున్న డీఎంహెచ్‌వో శ్రీహరి

తిరుపతి సిటీ, జనవరి 26 : ఉత్తమ సేవలందించిన పలువురు వైద్యాధికారులను అవార్డులు వరించాయి. పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో శుక్రవారం నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ వెంకట్రమణారెడ్డి చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో జిల్లా స్థాయిలో అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తుండటంతోపాటు కోవిడ్ సేవలను అందించడంలో రాష్ట్రంలోనే గుర్తింపు సాధించిన డీఎంహెచ్‌వో డాక్టర్ శ్రీహరి అవార్డు అందుకున్నారు. రుయాస్పత్రిలో రోగులకు చక్కటి వైద్య సేవలను అందించడంలో కృషి చేసిన సూపరింటెండెంట్ డాక్టర్ రవిప్రభు అవార్డును అందుకున్నారు.

వెంకటరమణ హాస్పిటల్‌కు ఉత్తమ అవార్డు


కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న డాక్టర్ వెంకటరమణ

తిరుపతి సిటీ, జనవరి 26 : ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందించడంలో ప్రథమ స్థానంలో నిలిచిన రెడ్డీ అండ్ రెడ్డీ కాలనీలోని వెంకటరమణ హార్ట్ అండ్ మెటర్నిటీ హాస్పిటల్‌కు ఉత్తమ అవార్డు లభించింది. ఈ మేరకు శుక్రవారం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ వెంకట్రమణారెడ్డి చేతుల మీదుగా హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ సి.వెంకటరమణ ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండీ ఆర్.నిరుపమ పాల్గొన్నారు.


టీటీడీ చీఫ్ పీఆర్వో రవి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న స్విమ్స్ స్టాఫ్ నర్సు పి.హరిత

మహనీయుల ఆశయాలతో ముందుకు సాగుదాం

● డిస్కం సీఎండీ కె.సంతోషరావు



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సీఎండీ కె.సంతోషరావు - ఉత్తమ సేవా పురస్కారం అందుకుంటున్న వాసురెడ్డి

తిరుపతి(ఆటోనగర్) జనవరి 26 : దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను ఆదర్శంగా తీసుకొని సంస్థ అభివృద్ధి కోసం ముందుకు సాగుదామని సదరన్ డిస్కం సీఎండీ కె.సంతోషరావు ఉద్యోగులకు పిలుపునిచ్చారు. తిరుపతి సదరన్ డిస్కం కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన స్వీకారం చేశారు. ఆయన మాట్లాడుతూ .ఉద్యోగుల అత్యుత్తమ సేవలతో సంస్థ ఏ గ్రేడ్ రేటింగ్ స్థాయికి చేరుకుందన్నారు. విద్యుత్ వినియోగదారుల సౌలభ్యం కోసం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం రూపొందించిన నూతన అప్లికేషన్లను ఆయన ఆవిష్కరించారు. ఉత్తమ సేవలు అందించిన సీజీఎంలు కె.గురవయ్య, కె.ఆర్.ఎస్.ధర్మజ్ఞాని, జీఎంలు సి.శారద, సిహెచ్.రామచంద్రరావు, ఎం.గోపాలకృష్ణ, ఎస్ఈలు ఎం.కృష్ణారెడ్డి, ఎం.ఉమాపతి, వి.విజయన్, కంపెనీ కార్యదర్శి బి.వి.ఎస్.ప్రకాష్, తిరుపతి రూరల్ ఈఈ వాసురెడ్డికి, డైరెక్టర్లు ఎన్.వి.ఎస్.సుబ్బరాజు, వి.ఎన్.బాబు, కె.శివప్రసాద్‌రెడ్డికి ఉత్తమ సేవా పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీజీఎంలు జి.రయణాదేవి, వరకుమార్, వి.సురేష్ కుమార్," ఎ.మురళి, డి.వి.చలపతి, పి.అయూబ్‌ఖాన్, విజయకుమార్‌రెడ్డి, రాధాజయశ్రీ, తిరుపతి టౌన్ డివిజన్ ఈఈ వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

ఎస్ఈ కార్యాలయంలో..

సదరన్ డిస్కం తిరుపతి సర్కిల్(జిల్లా)లో వినియోగదారులకు ఉత్తమ సేవలందించిన వారికి గుర్తింపు ఉంటుందని ఎస్ఈ కృష్ణారెడ్డి అన్నారు. ఎస్ఈ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలు విభాగాల్లో సేవలందించిన ఏఏవో జయరాంతో పాటు ఉద్యోగులకు పురస్కారాలు అందజేశారు.


ఎస్ఈ కార్యాలయంలో అవార్డు అందుకుంటున్న ఏఏవో జయరాం

కార్మిక శాఖ కార్యాలయంలో..

కార్మిక శాఖ కార్యాలయంలో ఉప కమిషనర్ బాలూనాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రైల్వేస్టేషన్‌లో ఎస్ఎంఆర్ చిన్నప్పరెడ్డి, బాలాజీ కాలనీలోని రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో సంఘం నాయకులు కె.ఆర్.శంకర్, ఐపీఎఫ్ కార్యాలయం వద్ద ఐసీఎఫ్ మధుసూదన్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.


కార్మిక శాఖ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బాలూనాయక్

ఆర్టీసీ ఉద్యోగులకు అవార్డులు

తిరుపతి(కొర్లగుంట), జనవరి 26: తిరుపతి జిల్లా ప్రజా రవాణా విభాగంలో విశేష పనితీరు కనబరిచిన అధికారులు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కలెక్టర్ వెంకటరమణారెడ్డి అవార్డులు ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్న వారిలో ప్రజారవాణాధికారి తిమ్మాడి చెంగల్‌రెడ్డి, సీబీఎస్ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ డి.రామచంద్రనాయుడు, అసిస్టెంట్ మేనేజర్ పుష్పలత(అలిపిరి డిపో), అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ కళ(మంగళం డిపో), ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ టి.సత్యనారాయణ(సీబీఎస్), డ్రైవర్ భక్తవత్సలం (వాకాడు డిపో), కండక్టర్ శ్రీనివాసులు(తిరుమల డిపో) ఉన్నారు.


ప్రశంసా అవార్డులు అందుకున్న ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం



తిరుపతి(కొర్లగుంట), జనవరి 26: 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కస్తూర్బా గాంధీ ట్రస్టు ఛైర్మన్ పి.సి.రాయలు స్వాతంత్ర్య సమరయోధులు ఆరవముదన్ (90), సీతారామమ్మ(90), జయలక్ష్మి(90)లను తిరుచానూరులోని నవజీవన్ వృద్ధాశ్రమంలో ఘనంగా సత్కరించారు. అనంతరం గాంధీ రోడ్డులో మహాత్మగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి, జాతీయ జెండా ఆవిష్కరించారు. స్థానికులకు స్వీట్లు, మిఠాయిలు పంచిపెటారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి, బండి మధుసూదన్‌రెడ్డి, ఉదయగిరి కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యంరెడ్డి, డాక్టర్ రెడ్డెప్ప, ఉమాపతి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులను సత్కరిస్తున్న పీసీ రాయలు

టాస్క్‌ఫోర్సు కార్యాలయంలో..

తిరుపతి అర్బన్, జనవరి 26: కపిలతీర్థం వద్దగల టాస్క్‌ఫోర్సు కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. టాస్క్‌ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ జాతీయ జెండా ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. ఉద్యోగులకు అభినందన పత్రాలు అందజేశారు. డీఎస్పీలు మురళీధర్, చెంచుబాబు, సీఐ శ్రీనివాస్, ఆర్ఐ సురేష్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు. కపిలతీర్థం వద్ద గల సీసీఎఫ్ కార్యాలయంలో సీసీఎఫ్ నాగేశ్వరరావు జెండా ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. తిరుపతి జిల్లా అటవీశాఖ అధికారి సతీష్ కుమార్‌రెడ్డి, డీఎఫ్‌వో శ్రీనివాసరావు, రేంజర్లు పాల్గొన్నారు. ఎస్వీ జూపార్కులో ఏసీఎఫ్ నాగభూషణం జెండా ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు.


టాస్క్‌ఫోర్సు కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఎస్పీ

విశిష్ట సేవలకు పురస్కారాలు


పురస్కారం అందుకుంటున్న హిమబిందు


పురస్కారాన్ని అందుకుంటున్న రాజనాల

తిరుపతి(విద్య) జనవరి 26: ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణాచలం రవి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వందనం సమర్పించారు. ఉద్యోగాలకు సేవా పురస్కారాలను ప్రదానం చేశారు. సూపరింటెండెంట్ హోదాలో ఎన్.హిమబిందు సేవా పురస్కారంతో పాటు ప్రోత్సాహకంగా రూ.4వేల నగదు బహుమతిని అందుకున్నారు. ● రాజనాలకు పురస్కారం: తిరుపతిలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవంలో ప్రభుత్వ జూనియర్ అధ్యాపకుల సంఘ జిల్లా అధ్యక్షుడు, చంద్రగిరి జీజేసీలో రసాయశాస్త్ర విభాగ అధ్యాపకుడు పి.రాజనాల కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఆయన్ను రాష్ట్ర అధ్యక్షుడు వి.రవి, జిల్లా కార్యదర్శి వంశీకృష్ణ, ప్రిన్సిపాల్ ఎస్.బాలసుబ్రమణ్యం అభినందించారు.


జెండా ఎగురవేస్తున్న ఆర్డీవో నిశాంత్‌రెడ్డి

ఆర్డీవో కార్యాలయంలో..

తిరుపతి (రవాణా), జనవరి 26 : ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో నిశాంత్‌రెడ్డి జెండా ఎగురవేసి, గౌరవ వందనం స్వీకరించారు. అర్బన్ తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు వెంకటరమణ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. మంగళంలోని తిరుపతి జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి డీటీవో ఆదినారాయణ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసరావు, కుసుమ, స్వర్ణలత, ఏవోలు విజయప్రశాంతి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మంగళం ట్రెండ్స్ పాఠశాలలో...

మంగళం ట్రెండ్స్ పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ పిల్లలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ప్రధానోపాధ్యాయులు కేశవులునాయుడు, స్కౌట్ అండ్ గైడ్స్ ఆఫీసర్లు పిల్లపాళెం మునిరత్నం, వెంకటేశులు, రాంబాబు, ఉప సర్పంచ్ రమేష్, నెమిలేటి కిట్టన్న పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..

వినాయకసాగర్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయజెండాను ఎగురవేశారు. అసోసియేషన్ నాయకులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, బాలాజీనాయుడు, శివారెడ్డి, యోగా వెంకటేష్, కృష్ణంరాజు, చంద్ర, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

తిరుపతి(తిలక్‌రోడ్), జనవరి 26: నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కిదాంబి ప్రమీలమ్మ ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు, జిల్లా అధికార ప్రతినిధి దూది రమేష్, బీసీ సెల్ కోఆర్డినేటర్ బయల గోపి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ప్రమీలమ్మ

గగన శోధనలో భారత్ ముందంజ


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్వీయూ వీసీ శ్రీకాంత్‌రెడ్డి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జనవరి 26: గగన శోధనలో మన దేశం ముందంజలో ఉందని ఎస్వీయూ వీసీ ప్రొఫెసర్ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. యూనివర్సిటీ మైదానంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగించారు. సాంకేతిక విజ్ఞాన రంగంలో ప్రపంచంలో మూడవ స్థానాన్ని, చంద్రునిపై అన్వేషణలో నాల్గవ స్థానాన్ని పొందిందన్నారు. భిన్నత్వంలో ఏకత్వంతో వసుదైక కుటుంబ భావన ద్వారా ప్రపంచానికే మన దేశం మార్గదర్శిగా నిలుస్తూ ఉందన్నారు. స్వాతంత్రోద్యమకారుల త్యాగం మరువరానిదన్నారు. యూనివర్సిటీ నూతన కోర్సులు, ప్రాజెక్టులు, పరిశోధనల ద్వారా ప్రగతిని సాధిస్తూ ఉందన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. రిజిస్ట్రార్ హుస్సేన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వీరుల త్యాగాన్ని మరవద్దు


జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న పద్మావతి వర్సిటీ వీసీ భారతి

స్వాతంత్ర్య ఉద్యమ వీరుల త్యాగాన్ని ఈ తరం మరువకూడదని పద్మావతి మహిళా యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ భారతి పేర్కొన్నారు. గణతంత్ర దినోత్సవంలో భాగంగా యూనివర్సిటీలో ఆమె శుక్రవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో విలువ ఉంటుందన్నారు. మహిళలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో పద్మావతి యూనివర్సిటీ ఎంతో కృషి చేస్తోందన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రజని పాల్గొన్నారు.


తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత శ్రీహరినాయుడుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న టీఎన్ఎస్ఎఫ్ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కొట్టే హేమంత్ రాయల్. టీఎన్ఎస్ఎఫ్ నగర అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, అభి, జయ ఆయన వెంట ఉన్నారు.

మరింత రుచికరంగా అన్నప్రసాదాలు

● తిరుమలలో రెండేళ్ల వరకు నీటి కొరత లేదు
● గణతంత్ర దినోత్సవంలో టీటీడీ ఈవో

తిరుమల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి భక్తులకు మరింత రుచికరంగా, నాణ్యంగా అన్నప్రసాదాలు అందించేందుకు అన్నప్రసాద విభాగాన్ని పునర్ వ్యవస్థీకరించనున్నట్లు టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి తెలిపారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం తిరుమల గోకులం విశ్రాంత గృహంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. శ్రీవారి ఆశీస్సులతో గతేడాది డిసెంబరు 6న కురిసిన భారీ వర్షంతో తిరుమలలోని జలాశయాలన్నీ నిండాయని, రానున్న రెండేళ్ల నీటి కొరత ఉండదని అన్నారు. గత ఆగస్టు నుంచి ఆరు నెలల వ్యవధిలో మెరుగైన వసతి, అన్నప్రసాదాలతో పాటు తిరుమల ఎస్వీ హైస్కూల్‌లో విద్యా ప్రమాణాల పెంపు తదితర ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చామన్నారు. టీటీడీ ఉద్యోగులతో పాటు నిఘా, భద్రతా సిబ్బంది, పోలీసులు మరింత అంకిత భావంతో భక్తుల సేవలో పునరంకితం కావాలని కోరారు. హిందూ ధార్మిక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ2 జగదీశ్వర్‌రెడ్డి, వీజీవో నందకిషోర్ పాల్గొన్నారు.

తిరుమలలో..

తిరుమల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): తిరుమలలో మంగళవారం పలు విభాగాల్లో శుక్రవారం గణతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎస్వీ హైస్కూల్‌లో అకాడమిక్ ఇన్‌చార్జ్ రంగలక్ష్మి ఆధ్వర్యంలో జెండా పండుగను నిర్వహించారు. సెంట్రల్ పోలీస్‌స్టేషన్ కాంప్లెక్స్, ట్రాఫిక్ పోలీస్టేషన్, ఫిల్టర్‌హౌస్, అగ్నిమాపక కేంద్రం, బీఎస్ఎన్ఎల్ తదితర ప్రాంతాలలో జెండా పండుగను వేడుకగా జరుపుకున్నారు. సేవా సంస్థ అయిన వారధి ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు సీఆర్‌వో కార్యాలయం వద్ద జెండా ఎగురవేశారు.

రేపు పుత్తూరులో మెగా వైద్యశిబిరం

రేణిగుంట, జనవరి 26: తిరుపతి విమానాశ్రయం సమీపంలోని బాలాజీ ఆస్పత్రి, వైద్యకళాశాల ఆధ్వర్యంలో ఆదివారం పుత్తూరు జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కె.ప్రణీత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, ఎముకలు, కీళ్లవ్యాధులు, ఊపిరితిత్తులు, నేత్ర, దంత, ఈఎన్‌టీ, స్త్రీల సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని పుత్తూరు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఆడుదాం ఆంధ్ర క్రికెట్ విజేత రాజులకండ్రిగ

ఏర్పేడు, జనవరి 26: ఏర్పేడు మండలం కోబాకలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ శుక్రవారం జరిగాయి. కోబాక జట్టుపై రాజులకండ్రిగ విజయం సాధించింది. ఈ కార్య క్రమంలో సర్పంచ్ చెంగల్‌రాజు, ఎస్‌టీఆర్ఎఫ్ రీజనల్ కో-ఆర్డినేటర్ గుండ్రాజు సుకుమార్, వైసీపీ నాయ కులు మధుసూదన్‌రాజు, సుధాకర్ రాజు, రవి, మల్లికార్జునరాజు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి కాలం చెల్లింది : టీడీపీ

పిచ్చాటూరు, జనవరి 26: వైసీపీ ప్రభుత్వానికి కాలం చెల్లిందని టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షుడు పద్మనాభ రాజు, ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హెలెన్ తెలిపారు. మండలంలోని కీళపూడిలో శుక్రవారం బాబు ష్యూరిటీ- భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి టీడీపీ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలు పంపిణీ చేశారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

జనసేనలో చేరిక

వరదయ్యపాళెం, జనవరి 26: బీఎన్‌కండ్రిగ మండలంలోని పార్లపల్లి గ్రామానికి చెందిన ఐదు కుటుంబాలు శుక్రవారం జనసేనలో చేరాయి. వారికి ఆ పార్టీ మండలాధ్యక్షుడు బాషా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ, బాలాజీ, ఢిల్లీ బాబు, రాజేష్, మురళి, శరత్, గురవయ్య, సుబ్రహ్మణ్యం, కేశవులు, భానుప్రకాష్, తేజకుమార్, ఉదయ్‌కిరణ్, పవన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో కార్మికుడి మృతి

రేణిగుంట, జనవరి 26: అమరరాజా కంపెనీలో పనిచేసే ఓ కార్మికుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. పోలీసుల కథనం మేరకు.. బివెంకటరమణ (32) అమరరాజాలో పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి విధులు ముగించుకుని శుక్రవారం ఉదయం ఇంటికి వచ్చి బాత్‌రూంకు వెళ్లి పడిపోయి మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. అర్బన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆకట్టుకున్న భారత చిత్రం



కేవీబీపురం జనవరి26: మండలంలోని వడ్డికండ్రిగ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ప్రోత్సాహంతో విద్యార్థులు గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఉప్పుతో భారత దేశ చిత్రాన్ని వేశారు. దానికి జాతీయ జెండా రంగులు వేశారు. ఆ చిత్రం పలువురిని ఆకట్టుకుంది.

ఉత్తమ ఎంపీడీవోగా శ్రీనివాసులు

పిచ్చాటూరు, జనవరి 26: పిచ్చాటూరు ఎంపీడీవో శ్రీనివాసులుకు ఉత్తమ అవార్డు దక్కింది. ఆయన తిరుపతి కలెక్టరేట్ వెళ్లి కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

ఘనంగా ప్రాకారోత్సవం

శ్రీకాళహస్తి, జనవరి 26: శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రాకారోత్సవం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. స్వామివారి సన్నిధి ఎదురుగా ధ్వజస్తంభం వద్ద ప్రదోషనందిపై స్వామి అమ్మవార్లను కొలువుదీర్చారు. అర్చకులు ప్రత్యేక పూజలు చేసి విశేషంగా అలంకరించారు. అనంతరం స్వామి అమ్మవార్లను ఆలయంలో ఊరేగించి తిరిగి కొలువుదీర్చారు. భక్తులు స్వామి, అమ్మవారిని దర్శించుకున్నారు.

వేడుకగా శుక్రవారం ఉత్సవం

శ్రీకాళహస్తి, జనవరి 26: శ్రీకాళహస్తీశ్వ రాలయంలో శుక్రవారం ఉత్సవం వేడుకగా జరిగింది. ఆలయంలోని అలంకార మండపంలో శుక్రవారం రాత్రి అమ్మవారి ఉత్సవ మూర్తిని విశేషంగా అలంకరించారు. ధూప, దీప నైవేద్యాలను సమర్పించిన అనంతరం అమ్మవారిని ఆలయంలో ఊరేగించారు.

ముక్కంటి సేవలో సిద్ధార్థ లూథ్రా



శ్రీకాళహస్తి, జనవరి 26: శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సుప్రీంకోర్టు ప్రముఖ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా కుటుంబ సమేతంగా దర్శించు కున్నారు. స్థానిక టీడీపీ నాయకులు వారికి స్వాగతం పలికారు. అనంతరం అధికారులు దర్శన ఏర్పాట్లు చేశారు. గురుదక్షిణామూర్తి సన్నిధిలో వేద పండితులు వేద స్వస్తి నిర్వహించి ఆశీర్వచనం ఇచ్చారు. టీడీపీ నాయకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

ముక్కంటి ఆలయంలో భక్తుల రద్దీ

శ్రీకాళహస్తి, జనవరి 26: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. గణతంత్ర దినోత్సవం సెలవు కావడంతో ఉదయం నుంచి రాత్రి వరకు సుమారు 30వేల మంది భక్తులు ఆలయాన్ని దర్శించుకున్నట్లు అధికారులు అంచనా వేశారు.

గూడూరు
సూళ్లూరుపేట/వెంకటగిరి



నాయుడుపేటలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న జడ్జి సంయుక్త



సూళ్లూరుపేటలో జెండా ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న ఆర్డీవో చంద్రముని



9వ బెటాలియన్‌లో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కమాండెంట్ ప్రకాష్



సీఐఎస్ఎఫ్ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న షార్ డైరెక్టర్



కోటలో ఎంపీపీ అంజమ్మ, ఎంపీడీవో భవానీ, జడ్పీటీసీ కోటయ్య, ఎంఈవో జెండా వందనం





గూడూరులో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్డీవో కిరణ్‌కుమార్, ఎమ్మెల్యే వరప్రసాదరావు, డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి - జాతీయ గీతాన్ని ఆలపిస్తున్న జిల్లా అదనపు న్యాయమూర్తి షమ్మీపర్వీన్ సుల్తానాబేగం

మువ్వన్నెల జెండా రెపరెపలు

గూడూరు, జనవరి 26: గణతంత్ర దినం సందర్భంగా వాడవాడలా జాతీయ జెండా రెపరెపలాడింది. గూడూరు సబ్‌కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఆర్డీవో కిరణ్‌కుమార్‌తో పాటు ఎమ్మెల్యే వరప్రసాదరావు, డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. తహసీల్దారు లీలా రాణి, సీఐలు వెంకటేశ్వర్లు, పాపారావు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీఈవో శివప్రకాశ్‌రెడ్డి, ఎంఈవో వెంకటేశ్వర్లు, అధికారులు, సిబ్బంది తది తరులు పాల్గొన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ జాతీయజెండా ఆవిష్కరించారు. స్థానిక దర్గా వద్ద దర్గాకమిటీ ఆధ్వర్యంలో ముస్లింలు గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి, కోర్టు ఆవరణలో ఏడవ అదనపు జిల్లా జడ్జి షమ్మీపర్వీన్ సుల్తానాబేగం, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు లీలారాణి, ఎన్‌బీకేఆర్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు జాతీయ జెండా ఆవిష్కరించారు.

చిల్లకూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాసులు జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఆర్ఐ రమ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

వెంకటగిరిటౌన్: మండల పరిధిలోని 9వ బెటాలియన్‌లో కమాండెంట్ ప్రకాష్ జెండా ఎగురవేసి వందనం చేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తనూజా రెడ్డి, తహసీల్దార్ రమేష్ బాబు, మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ రమణయ్య, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ సంగమేశ్వర రావు, ఎస్ఐ నరసింహారావు జెండా ఎగురవేశారు. వెమలపాలెంలోని గాంధీ విగ్రహం వద్ద గుమ్మడిపు డిల్లీబాబు జాతీయ జెండా ఎగురవేశారు. కాగా, మున్సిపల్ కార్యాలయంలో జరిగిన గణతంత్ర దినోత్సవంలో వైస్‌చైర్మన్ నక్కా భానుప్రియ, పలువురు కౌన్సిలర్లు ఆహ్వానం అందలేదంటూ వేదిక వద్ద విమర్శలు వ్యక్తమయ్యాయి.

వెంకటగిరి: మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తన నివాసంలోని టీడీపీ కార్యాలయం వద్ద పార్టీ నాయకులతో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అవిష్కరించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గంగోటి నాగేశ్వరరావు, కాపా శ్రీనివాసులు నాయుడు, నరసింహులు, సుధ, రవి, శ్రీహరి, నాని, సుకుమార్, హేమంత్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట: మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, మేనేజర్ మహ్మద్‌బాదర్‌మొహిన్, కౌన్సిలర్లు చంద్రారెడ్డి, దారా రవి, అశోక్, శాంతి, షబ్బీర్, జరీనా తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట టౌన్: పట్టణంలోని కోర్టులో జూనియర్ సివిల్ జడ్జి సంయుక్త జాతీయ జెండా ఆవిష్కరించి వందనం చేశారు. న్యాయవాదులు పార్థసారధిరెడ్డి, సోమశేఖర్, కిషోర్, వెంగయ్య, ఢిల్లయ్య, చదలవాడ కుమార్, శ్రీనివాసులు, హరనాథ్‌రెడ్డి, రమణయ్య, రఫీ, నారాయణ పాల్గొన్నారు. టీడీపీ కార్యాలయంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం జాతీయ జెండా ఆవిష్కరించారు.

సూళ్లూరుపేట: షార్‌లోని అంతరిక్ష కేంద్రీయ పాఠశాల మైదానంలో షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ జాతీయ జెండా ఎగురవేశారు. మార్చ్ ఫాస్ట్‌లో సీఐఎస్ఎఫ్ దళాలు, ఎన్‌సీసీ క్యాడెట్లు నుంచి గౌరవ వందనం స్వీకరించారు. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలువురి అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. సీఐఎస్ఎఫ్ బలగాలు విన్యాసాలు ఆకట్టుకున్నాయి. సీఐఎస్ఎఫ్ కమాండెంట్ రేఖా నంబియార్, షార్ గ్రూపు డైరెక్టర్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో చంద్రముని, కోర్టు ప్రాంగణంలో న్యాయమూర్తి అనిల్ కుమార్, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ నరేంద్రకుమార్, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ రవికుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ నాయకులు సుదర్శన్‌రావు, ఏవో గీతావాణి, ఎంపీడీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తడ: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కొలవి రఘురెడ్డి, ఎంపీడీవో అమోస్‌బాబు, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు జయజయరావు, డిప్యూటీ తహసీల్దారు శరత్‌బాబు, ఎమ్మార్సీలో ఎంఈవో మల్లికార్జునరావు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాసులురెడ్డి, భీములవారిపాళెం చెక్‌పోస్టు రవాణాశాఖ కార్యాలయం వద్ద ఎంవిఐ బాలకృష్ణ, ఎంపీపీ ప్రభాకరరావు, తడకండ్రిగ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అయ్యప్ప, తడ వద్ద సర్పంచు ఆర్ముగం జాతీయ జెండా ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు.

కోట: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అంజమ్మ, జడ్పీటీసీ కోటయ్య, ఎంపీడీవో భవానీ, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు పద్మావతి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ నాగబాబు, విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో డైరెక్టర్ డాక్టర్ విజయకుమార్‌రెడ్డి, బీసీ బాలుర గురుకులంలో గురుకులాల జిల్లా కన్వీనర్ నారాయణరావు జాతీయ జెండా ఎగురవేశారు.

పెళ్లకూరు: రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు రామయ్య, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ నన్నం ప్రన్నీల్ల, ఎంపీడీవో సురేష్‌బాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీకాంత్, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో మించల శంకరయ్య జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. ఆర్ఐ సంతోషిబాయి, ఏవో అన్నపూర్ణాదేవి, వైస్ ఎంపీపీ సుధారాణి, పీఆర్ ఏఈ వంశీ, తేజ, మేడిచ, కళ్యాణి, సుమతి, పీహెచ్ దయానందం, ఎంపీటీసీ కన్నలి కుమార్‌స్వామి, నాయకులు పీపీ రమణారెడ్డి, అట్ల కృష్ణయ్య, ఇలకా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఓజిలి: తహసీల్దారు శివరామసుబ్బయ్య, ఎంపీడీవో రాజశేఖర్, ఎంఈవో శైలజ, ఎస్ఐ ఆదిలక్ష్మి వారివారి కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. అలాగే మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, గ్రామ సచివాలయాలతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో మువ్వన్నె జెండా రెపరెపలాడింది.

చిట్టమూరు: స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ నిరంజన్ కుమార్, మండల కార్యాలయం వద్ద ఎంపీడీవో పాండే, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ గోపీ జాతీయ జెండా ఎగురవేశారు. జడ్పీటీసీ సభ్యుడు వెంకయ్య, గునపాటిశేషు ఎంపీటీసీ సత్యంద ప్రకటయ్య, ఆలేపు మధుపత పాల్గొన్నారు.

డక్కిలి: స్థానిక రెవెన్యూ కార్యాలయం ఆవరణలో తహసీల్దార్ రమేష్ బాబు, మండల కార్యాలయంలో ఎంపీడీవో ప్రసన్న, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటేశ్వర్లు, బాలయోగి గురుకుల కళాశాలలో ప్రిన్సిపాల్ నరసింహ, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో వెంకటేశ్వర్లు, జాతీయ జెండా ఎగురవేశారు.

దొరవారిసత్రం: మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ గోపినాథరెడ్డి, మండల కార్యాలయంలో ఎంపీడీవో రఘురామయ్య, విద్యాశాఖ కార్యాలయంలో ఎంఈవో-2 కృష్ణయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తిరుమలరావు, బీసీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ తిరుపతయ్య జెండా ఎగురవేశారు.

బాలాయపల్లి: స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయం వద్ద కార్యాలయ ఏవో విజిల్ కుమార్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ వీరనారాయణ జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు.









ఓజిలి, పెళ్లకూరు, చిల్లకూరు, చిట్టమూరులో జెండా ఎగురవేసి వందనం చేస్తున్న తహసీల్దార్లు శివరామసుబ్బయ్య, రామయ్య, శ్రీనివాసులు, డీటీ నిరంజన్‌కుమార్

29న త్యాగరాజ స్వామి ఆరాధన

శ్రీకాళహస్తి, జనవరి 26: శ్రీకాళహస్తిలో 29న త్యాగరాజ స్వామి ఆరాధన మహోత్సవం నిర్వహించనున్నట్లు నాయీ బ్రాహ్మణ వాయిద్య కళాకారుల సేవా సంఘం నాయకులు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని పొన్నాలమ్మ ఆలయ కళ్యాణ మండపంలో 29న నాదస్వర కచేరితో కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు.

అవార్డుల ప్రదానం

ఏర్పేడు, జనవరి 26: ఏర్పేడు మండలంలో పలువురు అధికారులకు అవార్డులు ప్రదానం చేశారు. విద్యుత్‌శాఖ డీఈ వాసుదేవ్ రెడ్డి చేతుల మీదుగా ఏఈ వాసు, ఇతర సిబ్బంది అవార్డులు అందుకున్నారు.









ప్రశంసా పత్రం అందుకుంటున్న ఆర్డీవో రవిశంకర్‌రెడ్డి, కానిస్టేబుల్ కృష్ణయ్య, కానిస్టేబుల్ చిరంజీవి, భాస్కర్, కమిషనర్ రమేష్ బాబు

ఉత్తమ సేవకులకు పురస్కారం

శ్రీకాళహస్తి, జనవరి 26: గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పలు ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు సిబ్బంది పురస్కారం అందు కున్నారు. శుక్రవారం తిరుపతి పోలీస్ పెరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా శ్రీకాళహస్తి ఆర్డీవో రవిశంకర్ రెడ్డి, కమిషనర్ రమేష్ బాబు ఉత్తమ సేవా పురస్కారం కలెక్టర్ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను పుర పాలక కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. శ్రీకాళహస్తి మండలం అమ్మపాళెం పంచాయతీ సెక్రటరీ భాస్కర్, శ్రీకాళ హస్తి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ విజయలక్ష్మి తదితరులు కలెక్టర్ నుంచి ఉత్తమ పురస్కారం పొందారు. అలాగే ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకాళహస్తి 2టౌన్ సబ్‌కార్, దూరల్ చిరంజీవి, తొట్టంబేడు పోలీస్‌స్టేషన్ నుంచి వాసు ఉత్తమ కానిస్టేబుళ్లుగా సేవా పురస్కారాలు అందుకున్నారు.

కార్మిక బస్సుయాత్రను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న టీఎన్‌టీయూసీ నాయకులు

పుత్తూరు అర్బన్, జనవరి 26: చిత్తూరు పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల్లో నిర్వహించనున్న చంద్రన్న కార్మిక చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని టీఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాఘవ నాయుడు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 4 గంటలకు నగరి పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బస్సుయాత్రను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జగన్ వైసీపీ అరాచక పాలనలో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఇసుకమాఫియా దుశ్చర్యల కారణంగా కార్మికులు దిన దిన గండం నూరేళ్ల ఆయుష్షులా బతుకులీడ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల సంక్షేమ నిధిని సైతం మళ్లించిన దరిద్రపు ప్రభుత్వం జగన్ సర్కారని మండిపడ్డారు. టీడీపీ, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కార్మికుల సంక్షేమం, వారికి కల్పించే ఉపాధిపై చర్చించి కార్యాచరణను ప్రకటించనున్నట్లు వెల్లడించారు. కార్మిక సంఘాలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలాజీ, అధికార ప్రతినిధి జ్యోతినాయుడు, నియోజకవర్గ అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు మాణిక్యవాసన్, ఆనంద రెడ్డి, అధికార ప్రతినిధి మోహన్‌బాబు, గంగాధర నెల్లూరు టీఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు గాలి బాబునాయుడు తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ సుమన్‌కుమార్ జన్మదిన వేడుకలు

నారాయణవనం, జనవరి 26: నారాయణవనం జడ్పీటీసీ, జడ్పీ ఫైనాన్స్ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్ జన్మదిన వేడుకలను శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో నిర్వహించారు. సుమన్‌కుమార్ కేక్ కట్ చేశారు. ఆయనకు ఎమ్మెల్యే ఆదిమూలం కేక్ తినిపించారు. పేదలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ దివాకర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

పుత్తూరు వార్తలు

తహసీల్దారుకు ప్రశంసాపత్రం

వడమాలపేట: వడమాలపేట మండల తహసీల్దార్ ఐసుబ్రహ్మణ్యం విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు ప్రశంసాపత్రం అందుకున్నారు. గణతంత్ర దిన వేడుకల సందర్భంగా శుక్రవారం తిరుపతిలోని పోలీస్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా తహసీల్దార్ ఐసుబ్రహ్మణ్యం ప్రశంసాపత్రం అందుకున్నారు. ఆయనను రెవెన్యూ కార్యాలయ సిబ్బంది అభినందించారు.



కలెక్టర్ వెంకటరమణారెడ్డి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న తహసీల్దారు సుబ్రహ్మణ్యం

ఘనంగా గణతంత్ర దిన వేడుకలు





నారాయణవనంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే ఆదిమూలం - పుత్తూరులో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర

పుత్తూరు అర్బన్, జనవరి 26: గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. జూనియర్ సివిల్ జడ్జి గోపాలకృష్ణ, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తడుకు పంచాయతీలోని ప్రభుత్వ పాఠశాలల వద్ద సర్పంచు బొజ్జిలివదన జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.

పుత్తూరు: కేకేసీ విద్యాసంస్థల్లో చైర్మన్ కుప్పయ్యశెట్టి జాతీయ జెండా ఆవిష్కరించారు. హోమియో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శరవణ, న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యూన్నీ రాణీ, విజయలక్ష్మి ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహేష్, బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ రమణ పాల్గొన్నారు. మండల రెవెన్యూ కార్యాలయంలో ఏఎస్ఓ మునిక్రిష్ణయ్య, స్వరూపరాణి, గురుస్వామి, వాకర్స్ అసోసియేషన్ భవనంలో సంఘ అధ్యక్షుడు కేవీఎన్ మూర్తి, డాక్టర్ శ్రీనివాసులురెడ్డి, గుణశేఖర్‌రెడ్డి, మాధవన్ యదు, విశ్రాంత ఉద్యోగుల భవనంలో అధ్యక్షుడు భాస్కర్‌రాజు జాతీయ జెండా ఎగురవేశారు.

పుత్తూరు టౌన్: ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మునివేలమ్మ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, హిమజా పాఠశాలలో చైర్మన్ నిషిధరాజు, కరస్పాండెంట్ సురేంద్రరాజు జెండా ఆవిష్కరించారు.

నారాయణవనం: ఎంపీడీవో కార్యాలయంలో సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. జడ్పీటీసీ సుమన్‌కుమార్, ఎంపీపీ దివాకర్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు. అలాగే భీమునిసమాధి, పాలమంగళం, నారాయణవనంలో జడ్పీ ఉన్నత పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

వడమాలపేట: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో కార్యాలయంలో బానుమూర్తి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామాంజనేయులు జాతీయ జెండాను ఎగురవేశారు.

ప్రజా సంక్షేమానికి కృషి: ఎంపీ గురుమూర్తి

నారాయణవనం, జనవరి 26: ప్రజా సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యతతో కృషి చేస్తామని తిరుపతి ఎంపీ, సత్యవేడు వైసీపీ సమన్వయకర్త గురుమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం నారాయణవనంలోని కమ్యూనిటీ భవనంలో వైసీపీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో సీఎం జగన్ ప్రతిపాదించిన అభ్యర్థులను గెలిపించుకోవడానికి నాయకులు, కార్యకర్తలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ దివాకర్ రెడ్డి, మండల కన్వీనర్ సోరకాయలు, ప్రధాన కార్యదర్శి కోనేటి బాబు, అన్నాదొరై, సాయి రవి, ఊరప్ప, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ గురుమూర్తి

కరకంబాడి గుట్టపై సీపీఎం షెడ్లు



రేణిగుంట, జనవరి 26: రేణిగుంట మండలం కరకంబాడి సచివాలయం సమీపంలోని గుట్టపై శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో పేదలు ఆక్రమణలకు పాల్పడ్డారు. తహసీల్దార్ కథనం మేరకు.. రేణిగుంట మండలం కరకంబాడి గ్రామలెక్క దాఖలాలోని 153 సర్వే నెంబరులో 40 ఎకరాల గుట్టపై సీపీఎం ఆధ్వర్యంలో పేదలు గుడిసెలు ఏర్పాటు చేశారు. తహసీల్దార్, సీఐ సుబ్బారెడ్డి సిబ్బందితో సంబంధిత స్థలానికి చేరుకుని ఆక్రమణలను తొలగించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు శివానందం, హరినాథ్‌లు అధికారులతో వాగ్వాదానికి దిగారు. రేణిగుంట మండలానికి చెందిన 3000 మందికి మూడేళ్ల క్రితం జగనన్న ఇంటి పట్టాలు ఇచ్చి, ఇంత వరకు వారికి స్థలాలు ఎందుకు చూపలేదని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇంటి స్థలాలు చూపకపోవడంతో తాము ప్రభుత్వ స్థలంలో పేదలకు ఇంటి స్థలాలు చూపించేందుకు ఈ కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. పేదలకు ఇంటి స్థలం ప్రభుత్వం చూపుతుందని అక్రమంగా గుడిసెలు వేస్తే కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ హెచ్చరించారు. కాగా భూ ఆక్రమణలకు పాల్పడిన సీపీఎం నాయకులపై కేసు నమోదు చేసినట్టు సమాచారం.

మురిసిన మువ్వన్నెల పతాకాలు



కల్లివెట్టు ఉన్నత పాఠశాల విద్యార్థుల జెండా వందనం

బుచ్చినాయుడుకండ్రిగ, జనవరి 26: మండలంలో 75వ గణతంత్ర వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో డీటీ చంద్రబాబు నాయుడు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సుబ్బలక్ష్మి, ఎంపీడీవో సాయి లహరి, పోలీసుస్టేషన్‌లో ఎస్‌ఐ వెంకటనరసింహ, ఎం ఈవో కార్యాలయంలో ఎంఈవో రవీంద్రనాథ్, మునిసుబ్రమణ్యం, మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం రమణయ్య మండలంలోని కల్లి వెట్టు ఉన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. మండలం లోని అన్ని పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు.



ఐఐటీలో జెండా వందనం

ఏర్పేడు: ఏర్పేడు మండలంలో వాడవాడలా మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. ఐఐటీలో డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ ఆధ్వర్యంలో అధ్యాపకులు, ప్రొఫెసర్లు, విద్యార్థుల నడుమ జెండా వందనం చేశారు. తహసీల్దారు కార్యాలయం వద్ద తహసీల్దారు శివప్రసాద్ జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు శ్రవణ్‌కుమార్, ఆర్‌ఐ సంతోష్‌కుమార్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రుల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు.

నాగలాపురం: నాగలాపురం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రసన్న కుమార్, పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ సుధా, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఎంపీడీవో బాబు, పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐ ఓబయ్య, ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి, విద్యుత్ శాఖ కార్యాలయంలో విద్యుత్ ఏడీ, ఎమ్మార్సీలో ఎంఈవో బాబయ్య జెండాను ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖలకు చెందిన అధికారులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.



వందన సమర్పణ చేస్తున్న తహశీల్దార్, పోలీసులు

కేవీబీపురం: మండలంలో ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎస్‌ఐ సునీల్, తహసీల్దార్ శ్రీదేవి, ఎంపీపీ మునిలక్ష్మి, డాక్టర్ కుమార్, హెచ్‌ఎం తమ తమ కార్యాలయంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. స్థానిక భారత్ గ్యాస్, పెట్రోల్ బంకు వద్ద ఆ సంస్థ అధినేత ధనుంజయరెడ్డి జెండాను ఎగురవేశారు.



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న తొట్టంబేడు తహసీల్దార్ సుధీర్‌రెడ్డి

తొట్టంబేడు: మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీవో కార్యాలయంలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.

పిచ్చాటూరు: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో ఆకట్టుకున్నారు.



జెండాకు వందనం చేస్తున్న జడ్జి గోపాలకృష్ణ

సత్యవేడు: సత్యవేడు జూనియర్ సివిల్ కోర్టు ప్రాంగణంలో ఇన్‌చార్జి న్యాయమూర్తి గోపాలకృష్ణ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల కార్యాలయం వద్ద ఎంపీడీవో చంద్రశేఖర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎంపీపీ ప్రతిమ, జడ్పీటీసీ విజయలక్ష్మి, ఎంఈవో రవి, వైసీపీ మండల కన్వీనర్ సుశీల్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీలు పాల్గొన్నారు. తహసీల్దార్ షేక్, జరీనాబేగం, ఎఫ్‌ఆర్‌వో జయప్రసాదరావు, సబ్‌జైలు సూపరింటెండెంట్ కసన్‌నాయక్, సీఐ దివాకర్‌రెడ్డి, ఎస్‌ఐ వీరాంజనేయులు, ఏవో మురళి, మెడికల్ ఆఫీసర్ డా. సురేష్, ఇరిగేషన్ డీఈ ఆదినారాయణ నాయుడు, ఈవోఆర్‌డీ ముని రవికుమార్, వారి వారి కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జగన్నాథాచార్యులు, పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఉషాదేవి, మహాత్మ జ్యోతిబాపూలే, బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ప్రసూన జాతీయ జెండాను ఎగురవేశారు.

● శ్రీసిటీలోని బిజినెస్ సెంటర్ వద్ద జిల్లా రిటైర్డ్ జడ్జి ఎంఆర్ శరవణ కుమార్ మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేశారు. శ్రీసిటీ సెక్యూరిటీ హెడ్ రమేష్ ఆధ్వర్యంలో సెక్యూరిటీ సిబ్బంది కవాతు నిర్వహించారు. ఇంకా శ్రీసిటీ పరిసరాల్లోని సెజ్ డెవలప్‌మెంట్ కమిషనర్ కార్యాలయం, క్రియా యూనివర్సిటీ, ఐఐఐటీ, చిన్మయ విద్యాలయం, ప్రభుత్వ పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు.

ఘనంగా గణతంత్ర దినోత్సవం



గోవర్ధనపురం పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న టీచర్లు

వరదయ్యపాళెం, జనవరి 26: వరదయ్య పాళెం మండ లంలో శుక్రవారం ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అన్ని ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలలు, కార్యాలయాల్లో ఈ వేడుకలను నిర్వ హించారు. జాతీయ జెండాను ఎగురవేసి గౌరవవందనం చేశారు. తహసీల్దారు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీపీ పద్మప్రియ, జడ్పీటీసీ వెంకటేశ్వర్లు, తహసీల్దారు గౌరీశంకర్‌రావు పాల్గొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీడీవో సుబ్రహ్మణ్యంరాజు, కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొన్నారు. అంబూరులోని ప్రాథమిక పాఠశాలల్లో జరిగిన వేడుకల్లో సర్పంచ్ సాయి రెడ్డి, విశ్రాంత ప్రొఫెసర్ అంబూరు సుబ్రహ్మణ్యం, అణిముత్యం నంద కిషోర్‌రెడ్డి పాల్గొన్నారు. గోవర్ధనపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో పదవ తరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ఎక్స్ అఫిషియో మెంబర్ గుత్తి త్యాగరాజు, ప్రధానోపాధ్యాయులు, టీచర్లు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి
సత్యవేడు

మద్యం స్వాధీనం..ఇద్దరి అరెస్టు



కేవీబీపురం జనవరి26: మండలంలో తెలుగు గంగ కాలువ గట్టుపైన శుక్రవారం ఉదయం అంగేరి చెరువు గ్రామానికి చెందిన కాసరం బుజ్జిబాబు (49) మద్యం విక్రయిస్తుండగా పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి 50 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ సునీల్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌ఐ లోకనాథం, సిబ్బంది విజయ్, సత్య తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు: మండలంలోని తంగేళ్లపాళెం గ్రామంలో ఇంటి వద్ద అక్రమంగా మద్యం విక్రయిస్తున్న చలపతిని పోలీసులు అరెస్టు చేశారు. అతడి నుంచి 14 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌ఐ రాఘవేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీవారి ఆలయాన్ని అభివృద్ధి చేయండి

శ్రీకాళహస్తి, జనవరి 26: శ్రీకాళహస్తి మండలం తొండమాన్ పురంలోని టీటీడీ అనుబంధంగా నిర్వహిస్తున్న ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గ్రామస్తులు శుక్రవారం టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డిని తిరుపతిలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కందాటి శేఖర్‌రెడ్డి, నారాయణరెడ్డి, దామోదర్‌రెడ్డి, పద్మనాభ రెడ్డి, కృష్ణయ్య, సంజీవయ్య, మాధవరెడ్డి పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

శ్రీకాళహస్తి, జనవరి 26: శ్రీకాళహస్తి రాజగోపురం ఎదుట శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహం ఏర్పాటుకు శుక్రవారం భూమి పూజ చేశారు. ముక్కంటి ఆలయం సమీపంలోని రాజగోపురం వద్ద ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ముక్కంటి ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు పాల్గొన్నారు.

వైసీపీ అంతం ప్రజా పంతం : జనసేన

శ్రీకాళహస్తి, జనవరి 26: వైసీపీని అంతం కోసం ప్రజలే పంతం పట్టారని జనసేన శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి వినుత అన్నారు. శ్రీకాళహస్తిలోని ఓటేరు కాలువ, సర్దార్ వీధి ప్రాంతాల్లో శుక్రవారం టీడీపీ, జనసేన ఉమ్మడి మేనిఫెస్టోపై ఇంటింటా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్, రాఘవయ్య, దినేష్, రవికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న సభ దద్దరిల్లాలి

శ్రీకాళహస్తి, జనవరి 26: సర్వేపల్లిలో జరగబోయే చంద్రన్న కదలిరా సభ ప్రజా హోరుతో దద్దరిల్లాలని టీడీపీ శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి అన్నారు. సర్వేపల్లి నియోజకవర్గ పరిశీలకులుగా బొజ్జల సుధీర్ రెడ్డిని ఆ పార్టీ నియమించింది. ఈమేరకు ఆయన సర్వేపల్లి టీడీపీ నాయకులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. కదలిరా సభకు పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. సభను విజయవంతం చేసేందుకు సమష్టిగా కృషిచేయాలని కోరారు.

అసత్యాలతో ఎంతకాలం దగా చేస్తారు

శ్రీకాళహస్తి, జనవరి 26: వైసీపీ పాలకులు అసత్యాలతో గిరిజనులను ఎంతకాలం దగా చేస్తారని టీడీపీ ఎస్టీ సెల్ పార్లమెంట్ అధ్యక్షులు సుబ్బయ్య శుక్రవారం ప్రకటనలో ప్రశ్నించారు. ఉప ప్రణాళిక నిధులను రాష్ట్రం దారి మళ్లించి దళిత గిరిజనులను దారుణంగా దగా చేసిందని విమర్శించారు. అంతేకాకుండా శుభ ప్రణాళిక అమలులో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు.

భారత గణతంత్రం సర్వోన్నతం





అంబేడ్కర్ విగ్రహం వద్ద గణతంత్ర దినోత్సవం, జెండా ఎగురవేస్తున్న జైలు సూపరింటెండెంట్ శ్రీకాంత్, బీజేపీ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించిన కోలా ఆనంద్

శ్రీకాళహస్తి, జనవరి 26: భారత గణతంత్రం ప్రపంచంలోనే సర్వోన్నతమైనదని 12వ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ అన్నారు. శ్రీకాళహస్తి అదనపు జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో శుక్రవారం గణతంత్ర దినోత్సవం వేడుకను ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సీనియర్ సివిల్ జడ్జి బేబీ రాణి, జూనియర్ సివిల్ జడ్జి కృష్ణప్రియ తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తి ఉపకారాగారంలో జైలు సూపరింటెండెంట్ శ్రీకాంత్, శ్రీకాళహస్తి తహశీల్దార్ ద్వారకనాథ్‌రెడ్డి కార్యాలయం వద్ద, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీలత జాతీయ జెండాను ఎగురవేశారు. వైస్ ప్రిన్సిపల్ మురళి, అధ్యాపకులు రాజేంద్రుడు, బాపనయ్య తదితరులు పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయం భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో వెంకటసుబ్బయ్య, భద్రత సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకాళహస్తిలోని అంబేడ్కర్ కూడలి వద్ద ప్రజా సంఘాల నాయకులు గణతంత్ర దినోత్సవం నిర్వహించారు. జై భీమ్ వ్యవస్థాపకులు పులి శ్రీకాంత్ పాల్గొన్నారు. సీపీఐ శ్రీకాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జన్మల గురవయ్య అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ కార్యదర్శి డాక్టర్ బత్తయ్య నాయుడు జాతీయ జెండాను ఎగరవేశారు. కాంగ్రెస్ నాయకులు శేఖర్, నాగూర్ పాల్గొన్నారు. శ్రీకాళహస్తి కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంకులో చైర్మన్ శెట్టిపల్లి సురేష్ జాతీయ జెండా ఎగుర వేశారు. జడ్పీ బాలుర, బాలికల, బాబు అగ్రహారం పురపాలక సంఘ పాఠశాల, సరస్వతి బాయ్ హై స్కూల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాలు పలు విన్యాసాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యులు జ్ఞానప్ప, చంద్రబాబు స్కౌట్ పర్యవేక్షకులు పార్వతి నిర్మల అజారుద్దీన్, సులోచన పద్మావతి, స్కౌట్ మాస్టర్లు యోగానంద గోపాలకృష్ణ వెంకటాద్రి మహేంద్ర పాల్గొన్నారు. జనసేన పార్టీ కార్యాలయం వద్ద ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వినుత జాతీయ జెండాకు వందనం సమర్పించారు. జనసేన నాయకులు చంద్రబాబు పాల్గొన్నారు. పట్టణంలోని విశ్వ భారతి స్కూల్లో చిన్నారులు పలు వేషధారణలతో ఆకట్టుకున్నారు. కరస్పాండెంట్ శ్రీధర్ పాల్గొన్నారు. తేరి వీధిలోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముక్కంటి ఆలయ చైర్మన్ అంజూరు శ్రీనివాసులు పాల్గొన్నారు. పట్టణంలోని పానగల్ జడ్పీ ఉన్నత పాఠశాల గణతంత్ర దినోత్సవంలో టీడీపీ నాయకుడు సత్రవాడ ప్రవీణ్ పాల్గొన్నారు. విద్యార్థులకు పలు క్రీడా పరికరాలను వితరణ చేశారు. టీడీపీ కార్యాలయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొజ్జల సుధీర్ రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షు విజయ్‌కుమార్, పార్లమెంట్ కోశాధికారి కంఠా రమేష్ పాల్గొన్నారు. పట్టణంలోని బేరివారి మండపం వద్ద బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, నియోజకవర్గ కో-కన్వీనర్ మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు. ఇక శ్రీకాళహస్తి ప్రభుత్వాసుపత్రి, ప్రభుత్వ బాలుర, బాలికల జూనియర్ కళాశాలలో, వన్ టౌన్, టూ టౌన్, రూరల్, తొట్టంబేడు పోలీస్ స్టేషన్లో, అగ్నిమాపక కేంద్రం, రైల్వే స్టేషన్, ఎంపీడీవో, వ్యవసాయ, ఐసీడీఎస్, హౌసింగ్, పురపాలక సంఘం, విద్యుత్ కేంద్రం వంటి అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ప్రాంగణంలో జెండా ఎగురవేశారు. దిస్కూల్‌లో జరిగిన వేడుకలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.



విద్యార్థులకు క్రీడా పరికరాలు వితరణ చేసిన సత్ర వాడ ప్రవీణ్



జెండా వందనం చేస్తున్న న్యాయమూర్తులు



టీడీపీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న బొజ్జల సుధీర్ రెడ్డి



జెండా ఎగురవేస్తున్న కోట వినుత



గాంధీ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

నల్ల చట్టాలను రద్దు చేయండి



రైతు, కార్మిక సంఘాల ర్యాలీ

శ్రీకాళహస్తి, జనవరి 25: వ్యవసాయ నల్ల చట్టాలను వెంటనే రద్దు చేయాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు కార్మిక, కర్షక సంఘాల నాయకులు అఖిల భారత కార్మిక, రైతు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. గణతంత్ర దినోత్సవం రోజున మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి జనార్దన్, హేమలత మాట్లాడుతూ వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తామని ప్రకటించి ఏడాది కావస్తున్నా మోడీ ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. వ్యవసాయంలో కార్పొరేట్ విధానానికి మోడీ ప్రభుత్వం ఎర్ర తివాచీ పరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగానే స్మార్ట్ మీటర్లు, ఉచిత విద్యుతు రద్దు అంశాలు తెరపైకి వచ్చాయన్నారు. రుణ విమోచన చట్టానికి చట్టబద్ధత తీసుకురాకుంటే త్వరలో భారత్ బంద్ నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య, జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, సంక్రాంతి వెంకటయ్య, నాగరాజు, రంగయ్య, రమణయ్య, వెంకటేష్, వేణు, గురునాథం, ఏఐటీయూసీ నాయకులు కత్తి ధర్మయ్య, బాలగురవయ్య, మించల శివకుమార్, గోపి పాల్గొన్నారు.

కామాక్షమ్మకు పొంగళ్లు



అన్నదానం చేస్తున్న దృశ్యం

వరదయ్యపాళెం, జనవరి 26 వరదయ్యపాళెం మండలం అంబూరు గ్రామంలో కొలువైన కామాక్షమ్మ అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పొంగళ్లు నిర్వ హించారు. అంబూరు గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ ప్రసన్న కుమార్ రెడ్డి శిథిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని గ్రామస్తులతో కలిసి పునర్నిర్మించారు. ఇది జరిగి ఏడాది అయిన సందర్భంగా అమ్మవారికి పొంగళ్లు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాయికుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విడిపోతే నష్టపోతాం: ఎంపీ గురుమూర్తి

పిచ్చాటూరు, జనవరి 26: మండలంలోని వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు కలిసి ఉంటే మంచి జరుగుతుందని విడిపోతే నష్టపోతామని ఎంపీ గురుమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశపు హాలులో నాయకుల ఆత్మీయ సమ్మే ళనం జరిగింది. శనివారం తిరుపతిలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అధ్యక్షతన జరిగే నియోజకవర్గ సమన్వయ సమా వేశానికి వైసీపీ కుటుంబ సభ్యులందరూ హాజరు కావాలని ఎంపీ కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ విష్ణుప్రియ, నాయకులు చలపతిరాజు, భాస్కర్‌నాయుడు, హరిబృందారెడ్డి, పద్మనాభం, తొప్పయ్య, మోహన్, తదితరులు పాల్గొన్నారు.

కేవీబీపురం: మండలంలోని నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు కార్యకర్తలు సహకారం అందిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తిరుపతి ఎంపీ గురుమూర్తి చెప్పారు. శుక్రవారం ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మండల కన్వీనర్ గవర్ల కృష్ణయ్య, ముదిరాజ్ సంఘ డైరెక్టర్ ధనుంజయ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.





కలెక్టర్ నుంచి అవార్డును అందుకుంటున్న సత్యవేడు తహసీల్దార్ జరీనాబేగం, చిన్నపాండూరు డాక్టర్ లావణ్య, శ్రీసిటీ సీఐ వి.భాస్కర్




కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా డీజీపీ కమెండేషన్ డిస్క్ అవార్డు అందుకుంటున్న నాగలాపురం కానిస్టేబుల్ వెంకటముని, కలెక్టర్ నుంచి అవార్డు అందుకుంటున్న నాగలాపురం తహసీల్దార్ ప్రసన్న కుమార్

గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం తిరుపతి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పలువురు అధికారులు ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. కలెక్టర్ వెంకట్రమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వరరెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

నేడు ప్రభుత్వ ఆస్పత్రి అదనపు అంతస్తు ప్రారంభం

శ్రీకాళహస్తి, జనవరి 26: శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నాడు నేడు పనులు కింద నిర్మించిన అదనపు అంతస్తుని శనివారం ప్రారంభించనున్నారు. ఈ మేరకు రెండు రోజుల నుంచి ఏర్పాట్లు సాగిస్తున్నారు. ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి హాజరుకానున్నారు.

టీడీపీని ఆదరించండి

శ్రీకాళహస్తి, జనవరి 26: వచ్చే ఎన్నికల్లో టీడీపీని ఆదరించాలని టీడీపీ నాయకురాలు రిషితా రెడ్డి కోరారు. తొండమనాడు, బొక్కిసం పాలెం, రామలింగాపురం గ్రామాల్లో శుక్రవారం ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ మండల అధ్యక్షులు కామేష్ యాదవ్, నాయకుడు భక్తి రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, జగదీశ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సుభాషిణి పాల్గొన్నారు.

రేణిగుంటలో మువ్వన్నెల రెపరెపలు

రేణిగుంట, జనవరి 26: రేణిగుంటలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. బస్టాండ్ వద్ద నున్న గాంధీ విగ్రహానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మునిచంద్రారెడ్డి, టౌన్ అధ్యక్షుడు మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు పుష్పనాథ్, నవాబ్‌జాన్, సీటీ సుబ్రహ్మణ్యం, నాదమునిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ● రైల్వే స్టేషన్ ప్రాంగణంలోని ఆర్పీఎఫ్ కార్యాలయం వద్ద ఐపీఎఫ్ సందీప్‌కుమార్ పతాకావిష్కరణ చేసి వందన స్వీకారం చేశారు. రైల్వేస్టేషన్‌లో ఎస్ఎంఆర్ శేషగిరినాథరెడ్డి పతాకావిష్కరణ చేశారు. రైల్వేస్టేషన్ ప్రాంగణంలో గాంధీ, కస్తూర్బా విగ్రహాలకు రైల్వే విశ్రాంత ఉద్యోగులు పూలమాలలు వేసి జెండా వందనం చేశారు. ● తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఉదయ సంతోష్ పతాకావిష్కరణ చేశారు. ● రేణిగుంట రూరల్ సర్కిల్ కార్యాలయంలో సీఐ సుబ్బరాయుడు, అర్బన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ సుబ్బారెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఎస్‌ఐ ధర్మారెడ్డి సిబ్బంది పాల్గొన్నారు. ● రేణిగుంట పంచాయతీ కార్యాలయంలో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు ఎమ్మెల్యే కుమార్తె పవిత్రారెడ్డి బహుమతులు అందజేశారు. సర్పంచ్ ఆర్.నగేశం, ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు. ● కరకంబాడి సమీపంలోని అమరరాజా విద్యాలయంలో అమరరాజా బ్యాటరీస్ ఆర్థిక విభాగం మేనేజింగ్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దేవప్రియ, డిప్యూటీ హెచ్‌ఎం జయంతి పాల్గొన్నారు. అదేవిధంగా అమరరాజా కర్మాగారంలో జనరల్ మేనేజర్ లోకరామనాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.




గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన టీడీపీ నాయకులు, అమరరాజా విద్యాలయంలో గణతంత్ర దినోత్సవం



ప్రసంగిస్తున్న టీజీ వెంకటేశ్, వేదికపై అంబికా కృష్ణ, నూతన కార్యవర్గ సభ్యులు

ఆర్యవైశ్యులకు అన్యాయం జరిగితే ఖబడ్దార్

- వచ్చే ఎన్నికల్లో ఐదు నుంచి పది టికెట్లు ఇవ్వాలి
- ఆర్యవైశ్య మహాసభలో మాజీ మంత్రి టీజీ వెంకటేశ్

గుంటూరు, జనవరి 26: 'ఆర్యవైశ్యులకు అన్యాయం జరిగితే ఖబడ్దార్! నేనున్నా.. ఎవరికి ఏ ఇబ్బందులు వచ్చినా అందరూ అండగా ఉండాలి' అని మాజీ మంత్రి టీజీ వెంకటేశ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్యమహాసభ నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం శుక్రవారం గుంటూరులో జరిగింది. ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఏ రాజకీయ పార్టీలైనా ఐదు నుంచి 10 స్థానాలు ఆర్యవైశ్యులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. 'వైసీపీ ప్రభుత్వం ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసింది.. వెయ్యి కోట్ల సంగతి సరే.. కనీసం ఇప్పటికైనా మించిపోయింది లేదు రూ.100 కోట్లు డిపాజిట్ చేయాల'ని కోరారు. గుంటూరు పశ్చిమ నుంచి ఎమ్మెల్యే మద్దాళి గిరికి వైసీపీ టికెట్ నిరాకరించం తనకు బాధని పించిందన్నారు. మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగడానికి ప్రయత్నించాలని పిలుపునిచ్చారు. సంఘం పూర్వాధ్యక్షుడు జయంతి వెంకటేశ్వర్లు, క్రేన్ గ్రూప్ సంస్థల అధినేత జీవీఎస్ఎల్ కాంతారావు, మద్దాలి గిరి, పోతుల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గం

సభలో ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ మహాసభ గౌరవ చైర్మన్‌గా మాజీ మంత్రి టీజీ వెంకటేశ్, మహాసభ అధ్యక్షుడిగా చిన్ని రామసత్యనారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తిరివీధి ప్రకాశరావు, ప్రధాన కార్యదర్శిగా శేగు షణ్ముఖరావు ప్రమాణం చేశారు. కోశాధికారిగా నుదురుమాటి శ్రీనివాస్, చీఫ్ ఆర్గనైజర్‌గా కోట గురుబ్రహ్మం, యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా దూపకుంట్ల శబరివరప్రసాద్, పొలిటికల్ చైర్మన్‌గా కోట సత్యం, అడ్వైజర్‌గా పోతుల సురేష్ ప్రమాణస్వీకారం చేశారు.

వైసీపీ అభ్యర్థులకు దొంగ డబ్బే ఆధారం

- చిత్తూరులో స్మగ్లర్ తీసుకెళ్లిన ఆ 50 కోట్లు ఎవరివి?
- పోలీసులు తేల్చాలని అమరనాథ్‌రెడ్డి డిమాండ్

చిత్తూరు, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): వైసీపీ అభ్యర్థులకు ఎర్రచందనం, ఇసుక, మద్యం అక్రమ రవాణా ద్వారా లభించే దొంగ డబ్బే ఆధారమని మాజీ మంత్రి, టీడీపీ నేత అమరనాథ్‌రెడ్డి ఆరోపించారు. 'కోట్ల సొమ్ముతో పరార్' అంటూ శుక్రవారం 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. దీనిపై ఆయన చిత్తూరు జిల్లా పలమనేరు నుంచి 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో మాట్లాడారు. చిత్తూరు వైసీపీ అభ్యర్థి విజయానందరెడ్డికి చెందిన అయ్యప్ప వెంచర్‌లో బుధవారం ఎర్రచందనం స్మగ్లర్లు సమావేశమై రూ.కోట్ల సొమ్ము పంచుకోవడంలో గొడవ పడ్డారని అన్నారు. అక్కడి నుంచి ఓ స్మగ్లర్ రూ.50 కోట్లతో పరారవ్వగా, జిల్లాకు చెందిన అధికార పార్టీ నేత రంగంలోకి దిగారని.. స్మగ్లర్‌ను, రూ.50 కోట్లను పట్టుకునే బాధ్యతను పోలీసులకు అప్పగించారని ఆయన ఆరోపించారు. జిల్లా పోలీసులు ఈ వ్యవహారాన్ని మూడో కంటికి తెలియకుండా డీల్ చేస్తున్నారన్నారు. ఆ రూ.50 కోట్ల సొమ్ము ఎవరిదో వెంటనే తేల్చాలని అమర్ డిమాండ్ చేశారు.

ఏపీ నాన్ గజిటెడ్ సంఘంలోకి గజిటెడ్ ఆఫీసర్స్

అమరావతి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ నాన్ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ పేరును ఇక నుంచి ఆంధ్రప్రదేశ్ నాన్ గజిటెడ్, గజిటెడ్ అధికారుల సంఘంగా మార్పుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఏపీ నాన్ గజిటెడ్ అధికారుల సంఘంగా ఉండేది. ఆ సంఘం స్టేట్ కౌన్సిల్ సమావేశం నిర్వహించుకుని పేరు మార్పుపై తీర్మానించింది. సంఘం బైలాను కూడా మార్చారు. ఈ మార్పులను స్టేట్ కౌన్సిల్ ఆమోదించి ప్రభుత్వానికి పంపింది. ప్రభుత్వం పరిశీలించి మార్పులకు ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వ గజిటెడ్ ఉద్యోగులు సంఘంలో సభ్యులుగా చేరడానికి వీలుగా నిబంధనలకు సవరణ చేశారు.

దేవుడినైనా వేలం!

(మొదటి పేజీ తరువాయి)

టీచర్ల డిప్యుటేషన్లు మొదలుకొని కరోనా సమయంలో ప్రైవేటు ఆస్పత్రుల్లో బెడ్లు అమ్ముకోవడం వరకు.. అన్ని పనుల్లోనూ కాసుల వేటే. ఆయన, ఆయన అనుచరగణం.. వీరి అక్రమాలు ఘనం! చివరకు దేవుడి ఆస్తులనే కబ్జా చేసేందుకు తెగించారు. ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన దుర్గమ్మ ఉత్సవ రథంపై ఉన్న మూడు వెండి సింహాలు 2020 సెప్టెంబరులో చోరీకి గురయ్యాయి. ఈ సమయంలో మంత్రి చేసిన వ్యాఖ్యలు విచారణను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయన్న విమర్శలు అప్పట్లో వచ్చాయి. వెండి సింహాలు గత ప్రభుత్వ హయాంలోనే చోరీకి గురి అయిఉండొచ్చునని ఆయన వ్యాఖ్యానించారు. వాస్తవానికి ఈ చోరీ వెనుక మంత్రి అనుచరుల హస్తమే ఉందన్న ప్రచారం జరిగింది. చివరికి అనామకులను ఈ కేసులో నిందితులుగా చూపి కేసు మూసివేశారు.

అమ్మో ఎమ్మెల్యే

అది మంత్రికే చెల్లింది..

పలు ఆలయాలను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే కొత్త సంస్కృతికి ఆయనే నాంది పలికారు. మంత్రి పక్కనే ఉన్న శ్రీసత్యభామ రుక్మిణీ సమేత శ్రీవేణుగోపాల స్వామి దేవస్థానాన్ని ఒక కులసంఘానికి కట్టబెడుతూ జీవో విడుదలైంది. ఆ ఆలయాన్ని తమ పూర్వీకులు నిర్మించారని, అది తమకు చెందుతుందని ఆ కులస్థులు పెట్టుకున్న దరఖాస్తు మేరకు ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఆలయానికి ఉన్న సుమారు రూ.కోట్లు విలువైన ఆస్తులను కొట్టేసే ప్లాన్‌లో భాగంగానే ఈ జీవో విడుదలైంది. ప్రతిఫలంగా భారీగానే ఆ నేతకు లబ్ధి చేకూరిందని ప్రచారం జరిగింది. వేణుగోపాలస్వామి ఆలయానికి నెలకు సుమారు లక్ష రూపాయలు సమకూరే ఆస్తులు ఉన్నాయి. గుడి చెంతనే 21 కమర్షియల్ దుకాణాలు ఉన్నాయి. మైలవరం నియోజకవర్గం కౌలూరులో 2 ఎకరాల పొలం ఉంది. ఇలాంటి ఆలయాన్ని కుల సంఘం పెద్దలు అడిగారని ప్రభుత్వం ఆగమేఘాలపై కట్టబెట్టేయడం అప్పట్లో అనుమానాలు రేపింది.

సొంత ఆలయానికి రూ.1.30 కోట్ల సీజీఎఫ్ నిధులు

మంత్రి కుటుంబం చేతిలో ఓ ఆలయం ఉంది. జీర్ణావస్థలో ఉన్న ఆలయాల మరమ్మతుల కోసం సర్వశ్రేయోనిధి(కామన్ గుడ్ ఫండ్- సీజీఎఫ్) నిధులను దేవదాయశాఖ వినియోగిస్తుంది. అయితే, తన పరపతిని వాడి ఈ నిధులను తన కుటుంబం ఆలయానికి ఆయన మళ్లించారు. ఏకంగా పురావస్తు శాఖ ఆధీనంలోని స్థలాన్ని ఆక్రమించేశారు. దేవాదాయశాఖలో రిజిస్టర్డ్ ఆలయంగా ఉన్న ఈ ఆలయానికి ఈవో ఉండరు. ప్రైవేటు ట్రస్టీల ఆధ్వర్యంలో నిర్వహణ జరుగుతోంది. ఆ నేత తండ్రి ఆలయం ట్రస్టు చైర్మన్. గత కొన్నేళ్లుగా ఆయనే చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. ఈ ఆలయం చుట్టుపక్కల ప్రాంతమంతా ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా వారి పరిధిలోకి వస్తుంది. ఈ నేపథ్యంలో ఆయన మంత్రి అయిన తర్వాత ఈ ఆలయం చుట్టుపక్కల ఉన్న పురావస్తు శాఖ స్థలంపై కన్ను పడింది. ఆ శాఖ స్థలాన్ని ఆలయం పేరుతో తమ ఆధీనంలోకి తెచ్చుకుని అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ షాపుల నిర్మాణానికీ సీజీఎఫ్ నిధులను రూ.1.30 కోట్లు కేటాయింప చేసుకున్నారు. సాధారణంగా సీజీఎఫ్ నుంచి గరిష్ఠంగా రూ.40 లక్షల వరకు కేటాయిస్తుంటారు. కానీ మంత్రి సొంత ఆలయం కావడంతో చేయి కాస్త పెద్దదైంది. ఈ నిధులతో 10 దుకాణాలతో భారీ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాన్ని చేపట్టారు.

కరోనానూ క్యాష్ చేసుకున్నారు..

కరోనా కాలంలోనూ ఆ నేత కక్కుర్తి బుద్ధిని బయటపెట్టుకున్నారు. ప్రైవేటు ఆసుపత్రులు, మందుల దుకాణాల వారిని మంత్రి అనుచరుడు సమావేశపరిచిన తాము సరఫరా చేసే పీసీడీ మందులనే కొనుగోలు చేయాలని హుకుం జారీ చేశారు. మాట వినకుంటే ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ పీసీడీ మందుల దందా ద్వారా కరోనా కాలంలో సుమారు రూ.50 కోట్ల మేర మంత్రి, ఆయన అనుచరులు ఆర్జించారు. 2020- 21లో కరోనా మహమ్మారి ప్రజలను బెంబేలెత్తిస్తున్న సమయంలో మంత్రి అండ చూసుకుని ఆయన అనుచరగణం భారీ ఎత్తున సొమ్ములు వెనకేసుకుంది. మంత్రి సన్నిహితుడిగా పేరొందిన ఒక మెడికల్ డిస్ట్రిబ్యూటర్ పీసీడీ మందుల దందాతో సుమారు రూ.50 కోట్లు పైచిలుకు ఆర్జించారు. ఫార్మా కంపెనీ తయారు చేసిన బ్రాండెడ్ మందుకు పేటెంట్ హక్కుల గడువు ముగిసిన తర్వాత ఆ మందు ఫార్ములాతో ఇతర కంపెనీలు ఏవైనా ఆ మందును తయారు చేసుకునే అవకాశం ఉంటుంది. ఇలా తయారు అయ్యేవే జనరిక్ మందులు. కొన్నిసార్లు పెద్ద కంపెనీలు కూడా మార్కెట్ పోటీని తట్టుకునేందుకు తాము గతంలో బ్రాండెడ్‌గా అమ్మిన మందులనే పేటెంట్ గడువు ముగిసిన తర్వాత బ్రాండెడ్‌తోపాటు జనరిక్ మందులుగా కూడా తీసుకొస్తుంటాయి. ఈ రెండు కాకుండా పీసీడీ మందులు అనేవి ఉంటాయి. ఫలాన మందు మాకు తయారు చేసి ఇవ్వండి, దానికి పేరు పెట్టుకుని, అమ్ముకుంటామని ఓ ఫార్మా కంపెనీతో ఒప్పందం చేసుకోవడం ద్వారా ఈ పీసీడీ మందుల తయారీ మొదలవుతుంది. ఉదాహరణకు ఓ ఫార్మా కంపెనీ డోలో పేరుతో ఓ మందు బిళ్లను తయారు చేసిందనుకుంటే అదే ఫార్ములాతో ఎలాంటి పేరు లేకుండా కేవలం ట్యాబ్లెట్లను తయారు చేసి ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడం అన్నమాట. వీటిలో భారీ ఎత్తున మార్జిన్ ఉంటుంది. నాణ్యంగా తయారు చేయించుకునే వ్యక్తి- తయారు చేసే వారిపైన ఆధారపడి ఉంటుంది. కరోనా కాలంలో నగరంలోని ప్రైవేటు ఆసుపత్రులు, మందుల దుకాణాల వారిని సమావేశపరిచిన మంత్రి అనుచరుడు తాము సరఫరా చేసే పీసీడీ మందులనే కొనుగోలు చేయాలని హుకుం జారీ చేశారు. మాట వినకుంటే ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించారు. ఈ పీసీడీ మందుల దందా ద్వారా కరోనా కాలంలో సుమారు రూ.50 కోట్ల మేర మంత్రి, ఆయన అనుచరులు ఆర్జించారు.

మామ పేరుతో రూ.8 కోట్ల స్థలాన్ని కొట్టేశారు...

మంత్రిగా ఉన్న సమయంలో ఈ నేతకు ఓఎస్‌డీగా ఓ వ్యక్తి పనిచేశారు. ఆయన మామ పేరుతో సుమారు రూ.8 కోట్ల విలువైన స్థలాన్ని అప్పట్లో ఆయన కొట్టేశారు. మంత్రి నియోజకవర్గం పరిధిలోని ఓ ఆశ్రమంలో 5.16 ఎకరాల భూమి దేవదాయశాఖ పేరుతో ఉంది. సుమారు రూ.15 కోట్లు విలువైన ఈ భూమి తమ పూర్వీకులదని, ఎన్‌వోసీ ఇవ్వాలంటూ అప్పలస్వామి సత్రం, ట్రస్టు నిర్వాహకులు దేవదాయశాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ భూమికి ఎన్‌వోసీ ఇప్పిస్తానని వారికి చెప్పి ఓఎస్‌డీ చక్రం తిప్పారు. ప్రతిఫలంగా తనకు ట్రస్టు నిర్వాహకులకు ఉన్న రూ. 8 కోట్ల విలువైన స్థలాన్ని ఇవ్వాలని ఒప్పందం చేసుకు మామ పేరుతో జీపీఏ చేయించేశారు. ఈ మొత్తం కథ ఆ నేత కనుసన్నల్లోనే నడిచింది. ఓఎస్‌డీ మామ...మంత్రి బినామీ అన్న ఆరోపణలు ఉన్నాయి.



శ్రీశైల మల్లన్న దర్శనానికి వెళ్తున్న జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప

మల్లన్న సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

శ్రీశైలం, జనవరి 26: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున స్వామి, అమ్మవార్లను రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. న్యాయమూర్తికి ఆలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ వెంకట జ్యోతిర్మయి స్వామివారికి అభిషేకం నిర్వహించారు.



ఖాద్రీశుడి ఆలయంలో జస్టిస్ మన్మథరావును సత్కరిస్తున్న అర్చకులు

ఖాద్రీశుడిని దర్శించుకున్న జస్టిస్ మన్మథరావు

కదిరిలీగల్/పుట్టపర్తి, జనవరి 26: శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో వెలసిన శ్రీఖాద్రీ లక్ష్మీనరసింహస్వామిని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మన్మథరావు శుక్రవారం దర్శించుకున్నారు. అలాగే పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో సత్యసాయి బాబా మహాసమాధిని జస్టిస్ మన్మథరావు దర్శించారు.



లోయలో పడిన వాహనం

రెండు రోడ్డు ప్రమాదాల్లో నలుగురు మృతి

- పల్నాడు జిల్లాలో బస్సు కిందకు దూసుకెళ్లిన ఆటో
- ముగ్గురు వ్యవసాయ కూలీలు మృత్యువాత
- 13 మందికి తీవ్రగాయాలు
- విశాఖ జిల్లాలో లోయలోకి వాహనం
- ఒకరి దుర్మరణం, ముగ్గురికి గాయాలు

చిలకలూరిపేట/అరకులోయ, జనవరి 26: రాష్ట్రంలో రహదారులు రక్తమోడాయి. రెండు జిల్లాల్లో జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో నలుగురు మరణించగా, పలువురు గాయపడ్డారు. పల్నాడు జిల్లా నరసరావుపేట-చిలకలూరిపేట రహదారిపై లింగంగుంట్ల గ్రామం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యవసాయ కూలీలు మృతి చెందారు. మరో 13 మంది తీవ్రంగా గాయపడ్డారు. చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామం నుంచి వీరంతా వ్యవసాయ పనుల నిమిత్తం ఆటోలో వెళ్తుండగా ప్రమాదం జరిగింది. అదుపు తప్పిన ఆటోను తప్పించేందుకు ఆర్టీసీ బస్సు డ్రైవర్ ప్రయత్నించగా సాధ్యపడలేదు. ఈ క్రమంలో బస్సు కిందకు వెళ్లడంతో ఆటో నుజ్జునుజ్జయింది. ఈ ప్రమాదంలో చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామానికి చెందిన వికసిరి హనుమాయమ్మ(60) అక్కడికక్కడే మృతి చెందగా, షేక్ హజరత్ వలి(70), గన్నవరపు శివ పార్వతి (65) ఆస్పత్రులకు తరలిస్తుండగా మృతి చెందారు. 13 మంది తీవ్రంగా గాయపడగా వారిని చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అనంతరం వారిలో పది మందిని మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కాగా.. విశాఖలోని ఓ షాపింగ్‌మాల్ గోదాములో పనిచేస్తున్న ఎనిమిది మంది సిబ్బంది, మరో ఇద్దరు పిల్లలు కలిసి శుక్రవారం అనంతగిరి, అరకులోయ మండలాల్లో పర్యాటక ప్రదేశాలను సందర్శించేందుకు ఇన్నోవా వాహనంలో బయలుదేరారు. అల్లూరి సీతారామరాజు జిల్లా సుంకరమెట్ట దాటిన తర్వాత పిడిబంద గ్రామానికి సమీపంలో మలుపు వద్ద వాహనం బ్రేకులు ఫెయిల్ అయ్యాయి. దీంతో వాహనం అదుపుతప్పి సుమారు 25 అడుగుల లోయలోకి కారు దూసుకుపోయి పెద్ద బండరాయిని ఢీకొని ఆగిపోయింది. ఈ క్రమంలో కారు మధ్య డోర్ తెరుచుకోవడంతో పైలా అన్నపూర్ణాదేవి (34) బయటకు పడిపోగా తలకు తీవ్రగాయాలయ్యాయి. ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో అరకులోయ ఏరియా ఆస్పత్రికి తీసుకువచ్చారు. అన్నపూర్ణాదేవి అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు ఎస్‌ఐ కుమార్‌బాబు తెలిపారు.



ఎం.కృష్ణారెడ్డి, ఎస్పీడీసీఎల్ జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ - ఈ.సుధాకర్‌రెడ్డి, ఆర్ అండ్ బీ జిల్లా ఇంజనీర్ - సీవీ శివప్రసాద్ డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ - డి.కోదండరామిరెడ్డి ఎస్‌డీసీ, జీఎన్ఎస్ఎస్ - డి.హరిత, తిరుపతి మున్సిపల్ కమిషనర్ - డి.సుశీలదేవి, డీఐడీవో జిల్లా ఇన్‌చార్జి ఆఫీసర్ - వి.శేఖర్ డీఈవో - ప్రతాప్, జిల్లా పరిశ్రమల అధికారి



సతీష్, జిల్లా అటవీ శాఖాధికారి - పెంచల్ కిశోర్, జిల్లా రెవెన్యూ అధికారి - జానకిరామ్, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి - విజయ్‌కుమార్, జిల్లా నీటి సరఫరాల అధికారి - కుప్పయ్య ప్రొటోకాల్ తహసీల్దార్ - శ్రీనివాసులు, ఎస్‌డీసీ ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ - రాజారఘువీర్, జిల్లా పౌరసరఫరాల అధికారి - శంకర్ నారాయణ, జిల్లా పంచాయతీరాజ్ అధికారి - నిశాంత్‌రెడ్డి, ఆర్డీవో తిరుపతి - జయరాజ్, భూముల సర్వే, రికార్డుల అధికారి - సుభాష్, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్



రాజశేఖర్‌రెడ్డి, జిల్లా పంచాయతీరాజ్ అధికారి - రూపేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా టూరిజం - భారతి కలెక్టరేట్ సూపరింటెండెంట్ - భానుచంద్, డిటీ కలెక్టరేట్ - ఝాన్సీలక్ష్మి, చంద్రశేఖర్ కలెక్టరేట్ సూపరింటెండెంట్లు - భాస్కర్ నాయుడు, ఎస్‌డీసీ ప్రొటోకాల్ అధికారి - చెంగల్‌రెడ్డి, జిల్లా ప్రజా రవాణాధికారి - జయపాల్, జిల్లా ఆడిట్ అధికారి - చెన్నయ్య, జిల్లా ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ - వెంకటేశ్వరరావు జిల్లా హౌసింగ్ ఆఫీసర్

ఉత్తమ సేవలకు పురస్కారం





టీటీడీ ఈవో ధర్మారెడ్డి నుంచి ప్రశంసాపత్రం తీసుకుంటున్న శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు - కృష్ణశేషాచల దీక్షితులు - ఎస్టేట్ ఆఫీసర్ మల్లికార్జున - డీఎఫ్‌వో శ్రీనివాసులు - ఏవీఎస్‌వో సాయి గిరిధర్ - అశ్విని ఆస్పత్రి సూపరింటెండెంట్ కుసుమ - కపిలతీర్థం ఆలయ సూపరింటెండెంట్ భూపతిరాజు - డీఈవో భాస్కర్ రెడ్డి - ఎలక్ట్రికల్ ఏఈ పార్థసారథి



అవార్డు అందుకుంటున్న ఎస్వీ ఆయుర్వేద కళాశాల సూపరింటెండెంట్ రేణుదీక్షిత్- డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డి -టీటీడీ ఎఫ్ఏ అండ్ సీఏవో బాలాజి



అవార్డు అందుకుంటున్న ట్రైనీ ఐపీఎస్ పాటిల్ దేవరాజ్ మనిష్ - ఏఆర్ అదనపు ఎస్పీ లక్ష్మీనారాయణరెడ్డి - ఎస్ఈబీ అదనపు ఎస్పీ ఎ.రాజేంద్ర - నేర విభాగం అదనపు ఎస్పీ బి. విమలకుమారి - శాంతి భద్రతల విభాగం అదనపు ఎస్పీ కులశేఖర్ - అదనపు ఎస్పీ జె.వెంకటరావు



ప్రశంసాపత్రం అందుకుంటున్న జిల్లా రవాణాశాఖ అధికారి ఆదినారాయణ - ఎంవీఐ శ్రీనివాసరావు - సీనియర్ అసిస్టెంట్ సునీత - ఆర్ఐ జానీబాషా